జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 05 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 59 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### తెలంగాణలోనూ ఇక బీజేపీ ఖాయం

**ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు**

హైదరాబాద్,మే4(ప్రజాజ్యోతి): తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

మిగతా1 2లో..

### కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

**వ్యూహాత్మకంగా ముఖ్యమంత్రి ప్రచార సరళి**
**మహేశ్ గౌడ్, తదితరుల ప్రశంసలు**

హైదరాబాద్,మే4(ప్రజాజ్యోతి): కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు

మిగతా 2లో..

# దళపతి



## తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతం

**ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం**

**అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్**

**ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు**

**తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం**

**ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి**

**పెద్దగా ప్రభావం చూపని బీజేపీ నేతలు**

**తమిళనాడు రాజకీయాల్లో ఒక ఊహించని బ్లాక్‌బస్టర్... ఎవరూ అంచనా వేయని ఒక అద్భుతమైన స్క్రిప్ట్ ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాలకు పైగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాజకీయ చరిత్రను తిరగరాస్తూ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) చారిత్రక విజయం దిశగా దూసుకెకుతోంది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే అంచున నిలిచి, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.**

చెన్నై,మే4(ప్రజాజ్యోతి): తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుండా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే

మిగతా 2లో..

## ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

- భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు
- భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు
- బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి
- గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం
- అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం
- తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా
- బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



న్యూఢిల్లీ,మే4(ప్రజాజ్యోతి): ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో

మిగతా 12లో..



# కూలిన దీదీ కోట

## బెంగాల్‌లో పాగా వేసిన బీజేపీ

**205 సీట్లతో భారీ విజయం నమోదు**

**మట్టి కరిచిన మమతా బెనర్జీ టిఎంసి**

**వ్యూహాత్మక ప్రణాళికతో కాషాయదళం విజయం**

### అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ

- బెంగాల్లో బీజేపీ పాగా .. మట్టి కరిచిన మమతా బెనర్జీ
- కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం
- తమిళనాట విజయ్ కొత్త కెరటం.. టీవీకే విజయం

**ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి**



న్యూఢిల్లీ,మే4(ప్రజాజ్యోతి): ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని

మిగతా 2లో..



కోల్‌కతా,మే4(ప్రజాజ్యోతి): బెంగాల్ దంగల్‌లో బిజెపి గెలిచింది. అనుకున్నట్లుగానే మమతను మట్టి కరిపించింది. టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు. మొత్తం 293 స్థానాల్లో 205 స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. మమతా బెనర్జీ పార్టీ 85 స్థానాలకు పరిమితం అయ్యింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో 20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే

మిగతా 2లో..

# భూముల మార్కెట్ విలువ పెంపు

- ఈనెల 26 లోపు రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు
- పంట కొనుగోళ్లలో వెనుకడుగు వేసేది లేదు
- రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు
- విద్యుత్ పవర్‌ప్లాంట్లలో అక్రమాలపై దర్యాప్తు
- దర్యాప్తును సీబీఐకి అప్పగించేందుకు ససిద్ధం
- మదర్ డెయిరీని ఎన్‌డీడీబీకి అప్పగింత
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి
- కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర కేబినెట్
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ముందుగా 10 శాతం చెల్లించే వెసులుబాటు
- మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లింపు
- అకాల వర్షాలతో రాష్ట్రంలో పంట నష్టం
- రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలి
- ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు బాధ్యత
- మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటీఐలు**



హైదరాబాద్,మే4(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడించారు. ధాన్యం కొనుగోళు ,, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలు, భూముల మార్కెట్ విలువ పెంపు తదితర అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించినట్లుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. పంట కొనుగోళ్ల విషయంలో వెనకడుకు వేసేది లేదని ఆయన స్పష్టం చేశారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని వెల్లడించారు. అందుకు సంబంధించి కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ భేటీలో గతంలో

మిగతా 12లో..

# ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి!

**అవినీతిని ప్రశ్నించినందుకే క్రిశాంక్ అరెస్ట్**

**జైలులో బిఆర్ఎస్ నేతకు పరామర్శ**

**ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని కేటీఆర్ ఆరోపణలు**

సంగారెడ్డి,మే4(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. ఆయనపై 35 కేసులు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్, సోషల్ మీడియాపై పెట్టిన శ్రద్ధలో ఒక్క పైసా అయిన.. సీఎం శాంతిభద్రతలపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. సోమవారం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలుకు కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేరుకున్నారు. జైల్లో ఉన్న మన్నే క్రిశాంక్‌తో వారు ములాఖత్ అయ్యారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కేపీ వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా

మిగతా 12లో..



# సంపాదకీయం

## బిజెపికి మరింత శక్తి !

బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభించింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించిది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించ నుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది. ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపాతం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు. పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా? లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా? అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్ధాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యుడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యుడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కొంత తోడ్పడిందనే చెప్పాలి.

## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

### జలుక్‌బరి నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో సిఎం గెలుపు

గువాహటి,మే4(ప్రజాజ్యోతి): అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు.

# దళపతి

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుడుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్



నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ దాదాపు 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ఇదే తొలిసారి. వీఎస్ బాబు గతంలో డీఎమ్‌కే, ఏఐఏడీఎమ్‌కే పార్టీల్లో సేవలందించారు. 2006-11 మధ్య పురసవల్కం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2011 వరకూ డీఎమ్‌కే ఉత్తర చెన్నై డిస్టిక్ట్ సెక్రటరీగా కూడా ఉన్నారు. 2011 నాటి ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. ఆ ఎన్నికల్లో సీఎం స్టాలిన్‌కు మెజారిటీ తగ్గడంతో విమర్శల పాలయ్యారు. అనంతరం అన్నాడీఎమ్‌కేలో చేరారు. ఈ ఏడాది నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీలో చేరారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టిన విజయ్ సారథ్యంలోని టీవీకే విజయపథంలోకి దూసుకెళ్తోంది. అయితే మెజారిటీకి 118 సీట్లు అవసరమవుతాయి. మెజారిటీ తగ్గిన పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఏయే పార్టీలతో సంప్రదింపులు జరిపే అవకాశం ఉందనే దానిపై తాజాగా సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకునేది లేదని టీవీకే ఇంతకుముందే ప్రకటించింది. అయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

## అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ

మొదటిపేజీ తరువాయి..

వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు



విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యూడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యూడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్‌డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరిలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస్9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు.

# కూలిన దీదీ కోట



మొదటిపేజీ తరువాయి..

పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపుదార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్‌స్థాయిలో 300 ఓట్లను సమీకరించగల వారికే టికెట్లు కేటాయించింది. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మూడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ్' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10-15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30-60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశరచారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టినట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణెళ్లి లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది. 2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు కళ్లెం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి.

పశ్చిమబెంగాల్‌లో మహిళా ఓటర్లను ఆకట్టుకొన్న పార్టీకే విజయం లభిస్తుంది. ఇప్పటికే టీఎంసీ నుంచి వారికి లక్ష్మీభాండార వంటి పలు పథకాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే తమ మ్యానిఫెస్టో లక్ష్యమంటూ భాజపా అగ్రనేత అమిత్‌షా ప్రకటించారు. అంతేకాదు, ప్రతి మహిళకు నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మమత సర్కారు ఇస్తున్న దానికిది రెట్టింపు. గర్భిణులకు రూ.21,000, మహిళలకు ఉచిత బస్సు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్, యువతకు నెలకు రూ.3,000 భృతి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఏక మొత్తంగా రూ.15,000 మద్దతు ప్రకటించింది. వరిని క్వింటాల్ రూ.3,100కు కొనుగోలు వాగ్దానం, పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రాష్ట్ర వాటా పెంచి రైతులకు ఏటా రూ.9,000 చెల్లించేట్లు ఇచ్చిన హామీలు ఆకర్షించాయి.

## కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యూడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

## తెలంగాణలోనూ ఇక బీజేపీ ఖాయం

మొదటిపేజీ తరువాయి..

గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకు పోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.



**పేరు మార్పు**

నేను, హరికాంత్ ఎల్ (పాత పేరు), తండ్రి పేరు ఆశా రెడ్డి, నివాసి:ఇం.నం. 6-41, దీపాయిగూడ గ్రామం, జైనాథ్ మండలం, ఆదిలాబాద్, తెలంగాణ, పిన్ 504309. నా పేరును "**లోక హరికాంత్** తండ్రి పేరు లోక ఆశారెడ్డి" (కొత్త పేరు)గా మార్చుకున్నానని, ఇకపై అన్ని సందర్భాలలో నన్ను లోక హరికాంత్‌గా పిలుస్తారని, ఈ రెండు పేర్లు ఒకే వ్యక్తికి చెందినవని దీని ద్వారా తెలియజేస్తున్నాను.

**పేరు మార్పు**

నేను, సూరజ్ (పాత పేరు), తండ్రి పేరు రాజేశ్వర్, నివాసి: బహదూర్‌పూర్, జైనాథ్, ఆదిలాబాద్, తెలంగాణ, పిన్ 504309. నేను నా పేరును "**పోల్కం సూరజ్** తండ్రి పేరు పోల్కం రాజేశ్వర్" (కొత్త పేరు)గా మార్చుకున్నానని మరియు ఇకపై అన్ని సందర్భాలలో నన్ను పోల్కం సూరజ్‌గా పిలుస్తారని, ఈ రెండు పేర్లు ఒకే వ్యక్తికి చెందినవని దీని ద్వారా తెలియజేస్తున్నాను.

## హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవ గోడ ప్రతుల ఆవిష్కరణ





**ఖానాపూర్ మే 4 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం కొమరం భీమ్ చౌరస్తా హనుమాన్ జంక్షన్లో గల శ్రీశ్రీశ్రీ సంకట మోచన కార్యసిద్ధి పంచముఖి ఆంజనేయ దేవస్థానంలో ఈనెల 12 మంగళవారం జరగనున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవం సందర్భంగా గోడ ప్రతులను ఆలయ కమిటీ ఆవిష్కరించింది గత ఆరు మాసాల క్రితం అత్యంత వైభవంగా ప్రతిష్టింపబడిన పంచముఖ హనుమాన్ ఆలయ వార్షికోత్సవం ప్రతినెల మాస ఉత్సవాలు నిర్వహిస్తుంది ఇందులో భాగంగా ఈనెల 12న హనుమాన్ జయంతి తో పాటు ఆరవ మాసోత్సవం యజ్ఞ చార్యులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆలయ అర్చకులు తిరునగిరి నందకిషోర్ ఆధ్వర్యంలో జప హోమాదులతోపాటు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ తోట హనుమంతు ఎడ్ల రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ సింగు ప్రవీణ్ లక్ష్మీనారాయణ అశోక్ రావు జోగు రాజేశ్వర్ డాక్టర్ రాములతో పాటు మాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ రాచమల్ల రాజశేఖర్ లు తెలిపారు కార్యక్రమం లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

**– అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 4 మే (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పరిపాలన అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సందర్శించి, సంబంధిత అధికారులతో సమీక్షను నిర్వహించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి రెండు దరఖాస్తులను స్వీకరించారు. అందిన విన తులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గడియారం శ్రీహరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రసాద్, మంచిర్యాల తహసీల్దార్ రహతుల హుస్సేన్, డీఎల్పీఓ ధర్మ రాణి, సంపత్, మెడికల్ డిపార్ట్మెంట్కు చెందిన ప్రదీప్, టీజీఎస్ఆర్టీసీ ప్రతినిధి శ్రావణ్ కుమార్, కిషోర్, ఇతర శాఖల అధికారులు ప్రశాంతి, హౌసింగ్ డిపార్ట్మెంట్కు చెందిన చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఎన్.ఎస్. కార్పొరేషన్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు




**మంచిర్యాల, 4, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్.ఎస్. కార్పొరేషన్లో ఖాళీగా ఉన్న కోకు అల్లలైన్ సంబంధిత ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించ నున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటనలో తెలిపారు. గతంలో 18, మార్చి,-2026న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తులు స్వీకరించబడిన అభ్యర్థులకు ఈ నెల 7వ తేదీన ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని, అభ్యర్థులు తప్పనిసరిగా తమ యథార్థ ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు ఫారం, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ (బ్యాడ్జితో), చెల్లుబాటు అయ్యే సంప్రదింపు వివరాలు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ తదితర పత్రాలు వెంట తీసుకు రావాలని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు అన్ని అసలు పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు తదుపరి సమాచారం ప్రత్యేకంగా అందజేయబడుతుందని కమిషనర్ తెలిపారు

## అనుమతులు లేని గోవధశాలలు మూసివేయాలి

**– గో అక్రమ రవాణాపై కఠిన చర్యలు కోరుతూ వినతి**



**మంచిర్యాల, మే 4 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న గోవధశాలలను వెంటనే మూసివేయాలని, గో అక్రమ రవాణాను అడ్డుకు నేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఎన్ని గోవధశాలలు ఉన్నాయి, వాటికి సరైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై పూర్తి స్థాయిలో లెక్కలు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. అనుమతులు లేని గోవధశాలలను వెంటనే మూసివేయాలని, గో అక్రమ రవాణాను నియంత్రించేం దుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాచురల్ ఎనిమల్ ట్రస్ట్ సభ్యులు వేముల హరిప్రసాద్, కర్ణకంటి రవీందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు నస్పూరి సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలు వద్దు సేంద్రియమే ముద్దు

**సాగు పద్ధతులపై శాస్త్రవేత్తల దిశానిర్దేశం**





**నేరడిగొండ, మే 04 ప్రజాజ్యోతి :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులను అందిపుచ్చుకుని, శాస్త్రీయ పద్ధతుల ద్వారా సాగు చేస్తేనే రైతులకు లాభసాటిగా ఉంటుందని ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సోమవారం నేరడిగొండ మండలం తేజాపూర్ గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రానమీ ప్రొఫెసర్ డాక్టర్ జి. మంజులత, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. అనిల్ కుమార్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం రైతులు మరియు శాస్త్రవేత్తల మధ్య ఒక వేదికగా పనిచేస్తూ సాంకేతికతను గ్రామ స్థాయికి చేరవేస్తుందని తెలిపారు. ప్రధానంగా యూరియాను సమతుల్యంగా వాడాలని, పంటల వివిధీకరణకు మొగ్గు చూపాలని కోరారు. రసాయన మందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు, బయోఫర్టిలైజర్లు, పచ్చిరొట్ట ఎరువుల ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దీనివల్ల నేలలో కార్బన్–నైట్రోజన్ నిష్పత్తి సమతుల్యంగా ఉంటుందని వివరించారు.

**పంట మార్పిడి అవసరం :** వరి, పత్తి, మక్కజొన్న వంటి అధిక నీటి వినియోగం గల పంటల కంటే పప్పు ధాన్యాలు, నూనె గింజల సాగు మేలని తెలిపారు. వర్షాధార పరిస్థితుల్లో పత్తి సాగు చేసే రైతులు హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్‌డిపిఎస్) పద్ధతిని అనుసరించాలని ప్రత్యేకంగా సూచించారు.

ఏఈఓ శ్యామ్ మాట్లాడుతూ.. రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకుండా, నేల పరీక్షల ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పొలంలో నేల నమూనాలను సేకరించే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపారు. సురక్షిత ఆహార ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రసాయనాల వినియోగం తగ్గించి మానవ ఆరోగ్యాన్ని కాపాడాలని శాస్త్రవేత్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్, ఏఈఓ కె. శ్యామ్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖానాపూర్, కడెం, మండల రైతాంగ జీవనాధారం

**సదర్ మాట్‌పై చిన్న చూపు**

**కాలువలో పెరిగిన తుంగ.. పట్టించుకోని అధికారులు**







**ఖానాపూర్, మే 4 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్, కడెం మండలాల రైతాంగ జీవన ఆధారమైన సధర్మాట్ పై చిన్న చూపు సంబంధితఅధికారులు ప్రభుత్వం చూపుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. పంటలకు సాగునీరు అందించే కాలువ పరిస్థితి దారుణంగా మారింది అధికారుల పర్యవేక్షణ లోపం కాలువలకు శాపంల వేలాది ఎకరాలకు నీరు అందించే కాలువలు అధ్వన్నంగా తయారైనాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం మండలాల్లో దాదాపు 22 కిలోమీటర్లు పొడువు ఎడమ , కుడి కాలువ 10 కిలోమీటర్లు పొడవు, చిట్యాల కాలువ 12 కిలోమీటర్లు పొడువు ఉంటుంది. 26 గ్రామాలకు ఈ సదర్మాట్ కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. అయితే ఏడుమ కాలువ కింద 18 గ్రామాలకు 6933 ఎకరాలు, కుడి కాలువ కింద ఒక గ్రామం ఉండగా 2167 ఎకరాలు, చిట్యాల టైల్యాండ్ డిస్ట్రిబ్యూటర్ కింద 7 గ్రామాలు 4020 ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందుతుంది ఖానాపూర్ మండలంలోని మేడం పల్లి ప్రాంతంలో సుమారు 130 పైగా సంవత్సరాల క్రితం అప్పటి నైజాం ప్రభుత్వం నిర్మించిన సధర్మాట్ను బ్యారేజీ నిర్మాణం సైతం ఇక్కడ జరపక పక్క నియోజకవర్గం లోని పొనకల్ తరలించకపోయి గత ప్రభుత్వంఅన్యాయం చేసింది పర్యవేక్షణ లేకుండా స్థానిక నాయకుల ప్రజాప్రతినిధుల అధికారుల విపక్ష పార్టీల అలసత్వానికి నిలువుటద్దంలో ఆయన పాలన లేక సదర్ మార్ట్ కాలువ వేలవేల పోతుంది కాంగ్రెస్ అధికార ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల ప్రారంభించిన సందర్భంగా ఈ ప్రాంత ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి ప్రత్యేక కెనాల్ నిర్మించాలని కెనాల్ పటిష్టం చేసి ఈ ప్రాంతానికి నీలి ఇచ్చిన తర్వాతే బ్యారేజీలో స్టోరేజ్ చేయాలని రైతాంగం కోరారు అయితే అధికార ప్రభుత్వం కూడా ఈ ప్రాంత సదర్మాట్ పై చిన్నచూపు చూస్తుందన్న దానికి నిదర్శనమే ఈ కాలువ పరిస్థితి కొట్టొచ్చినట్లు కనపడుతుంది

**ప్రవాహానికి అడ్డుగా పెరిగిన తుంగ :** సదర్మాట్ కాలువనే ఈ ప్రాంత రైతులకు జీవనదారం. అధికారులు రెండు పంటలకు సాగునీటి విడుదల చేస్తున్న కాలువ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం కాలువలో ఎగువ నుండి దిగువ వరకు తుంగ, పిచ్చి మొక్కలు పెరిగి ప్రవాహాని అడ్డుగా మారుతుంది. కాలువకు ఇరువైపులా తుంగ పెరిగింది. అలాగే కాలువ గైడ్ వాల్స్ పై కూడ వివిధ చెట్లు పెరిగాయి. అధికారులు ఎప్పటికప్పుడు తుంగ పెరగకుండ చర్యలు తీసుకోవాలి కాని పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. చెట్లు పెరగటంతో గైడ్ వాల్స్కు పగులు వచ్చి దెబ్బతింటున్నాయి. ఈ వేసవి కాలంలోనే తుంగ, పిచ్చి మొక్కలు, చెట్ల ను తొలగించి వేయాలని రైతులు కోరుతున్నాను. లేకపోతే దిగువ వరకు సాగు నీరు పూర్తి స్థాయిలో అందదని వాపోతున్నారు రానున్న రోజుల్లో వర్షాలు ప్రారంభమైనట్లయితే పనులకు ఆటంకం కలుగుతున్న దృశ్య అధికారులు పట్టించుకోని వెంటనే కాలువలకు ఇరువైపులా పెరిగిన తుంగ తుంగ తోపాటు కెనాల్ లోని చెత్త చేదారాన్ని తొలగించి గైడ్ వాళ్లను పటిష్టం చేయాలని రైతాంగం కోరుతున్నారు

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకోవాలి :** నూట 30 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సధర్మాట్ కాల్వపై ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతోంది గతంలో ప్రభుత్వాలు ఈ కెనాల్ చోటా బ్యారేజ్ నిర్మించకుండా అన్యాయం చేసిందని ప్రత్యేక కెనాల్ నిర్మిస్తానని విస్మరించిందని దీనికి ప్రస్తుత అధికార ప్రభుత్వం అప్పటి స్వర్గీయ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హామీ మేరకు బ్యారేజ్ నిర్మాణం జరిగిందన్న విషయాన్ని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అధికార పార్టీ ఎమ్మెల్యేగా నాయకత్వం వహిస్తున్న బొజ్జుపటేల్ ఖానాపూర్ కడెం రైతాంగానికి జీవన ఆధారమైన సదర్ మాట్కై ప్రత్యేక దృష్టిని సారించి ఏడు కిలోమీటర్ల ప్రత్యేక కెనాల్ లేదా దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రెండు పంటలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా "బొగ్గు గని కార్మికుల దినోత్సవం" వేడుకలు

**– పలువురు విశ్రాంత ఉద్యోగులకు సన్మానం**





**మంచిర్యాల, 4 మే (ప్రజాజ్యోతి) :** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో బొగ్గు గని కార్మికుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి తల్లి ఒడిలో 30 నుంచి 35 సంవత్సరాలపాటు వివిధ విభాగాల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన కార్మికులను పూలబొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముందు మాట్లాడిన సంఘం నాయకులు, బొగ్గు గనుల్లో మృత్యుగర్భంలాంటి పరిస్థితుల్లో పని చేస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన కార్మికుల సేవలను స్మరించారు. ఒకప్పుడు నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థను కార్మికులే తమ శ్రమతో లాభాల బాటలో నడిపించారని కొనియాడారు. వారు మాట్లాడుతూ 1952 మే 4న భారత పార్లమెంట్లో కోల్ మైన్స్ చట్టం ఆమోదం పొందిందని, బొగ్గు గనుల్లో పని చేసే కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం కోసం ఈ చట్టం తీసుకొచ్చారని గుర్తుచేశారు. అందుకే ప్రతి సంవత్సరం మే 4న దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 1774లో జార్ఖండ్‌లోని రాంచీ ప్రాంతంలో దేశంలో తొలి బొగ్గు గని ఏర్పడిందని, ఆ రోజు బొగ్గు గని కార్మికుడి పుట్టినరోజుగా భావిస్తూ గని కార్మికులు ఈ దినాన్ని స్మరించుకుంటారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోందని, విద్యుత్ ఉత్పత్తిలో ఇప్పటికీ బొగ్గే ప్రధాన వనరుగా కొనసాగుతోందని తెలిపారు. అయితే బొగ్గు గని కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు, యూనియన్లు, రాజకీయ నాయకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ మైనర్స్ డే సందర్భంగా కేవలం స్మరణలతో ఆగిపోకుండా కార్మికులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెన్షన్ను 50 శాతం కరువు భత్యంతో పెంచాలని, ఉచిత కార్పొరేట్ వైద్య సదుపాయాలు కల్పించాలని, 2016 నుంచి పెరిగిన గ్రాచ్యుటీ సీలింగ్ రూ.20 లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదారి నరసయ్య, ఉపాధ్యక్షులు బుర్ల జ్ఞాని, రామ్ రెడ్డి, నారాయణ, కార్యదర్శి ఏ. రాజేశం, నాయకులు సత్యనారాయణ, జె. నారాయణ, సత్యనారా యణ రాజు, జి. లక్ష్మణ్, పర్వతాలు యాదవ్, లక్ష్మీనారాయణ గౌడ్, రాజేందర్, రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ -- జై జై సింగరేణి", "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి", "సింగరేణి అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు.

# పంటల సాగులో మట్టి పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి







**జన్నారం,మే 4 (ప్రజాజ్యోతి) :** పంటల సాగులో మట్టి పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని జన్నారం మండలం, జన్నారం క్లస్టర్ ఏ ఈ ఓ. మల్యాల త్రిసంధ్య అన్నారు. సోమవారం ఉదయం పోనకల్ రైతు వేదికలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ పంటల సాగులో మట్టి పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సేంద్రియ వ్యవసాయం, ఎరువుల వినియోగం, కీటక నియంత్రణపై పలు సలహాలు, సూచనలు చేసి పలువురు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రైతులతో క్షేత్ర సందర్శన చేసి మట్టి పరీక్షకు మట్టిని ఎలా స్వీకరించాలో స్వయంగా తీసి చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జన్నారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ శాఖ వారి సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని, మట్టి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ కౌన్సిలర్ రవీందర్ రావు, ఇందనపల్లి వెటర్నరీ వైద్యాధికారి రాజకుమార్, నాయకులు అజ్మీరా నందు నాయక్, కృషి, సఖీలు జక్కుల రజిత, గోగు అంజలి తో పాటు సాయిల్ హెల్త్ వాలంటీర్స్, మరియు అధిక సంఖ్యలో రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

29. 290

వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం

ఏఎంసి వైస్ చైర్మన్ మాజీద్





**ఖానాపూర్ మే 4 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని రంగాపేట్ పెంబి మండలంలోని మందపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్ లు ప్రారంభించారు రైతులు మధ్య దళారీల జోలికి పోకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు ధాన్యం విక్రయించుకోవాలని సందర్భంగా కోరారు కార్యక్రమంలో పెంబి మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, గుడాల శంకర్, గుడిసె రమేష్, మల్లేశం, అన్నపూర్ణ, రాజు నాయక్ సుధాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా బాధితులకు అండగా పి.హెచ్.సి సిబ్బంది



**నేరడిగొండ, మే 04 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల పరిధిలోని బవాని తండాలో డయేరియా (విరేచనాలు) బారిన పడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సోమవారం నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడూర్ సబ్ సెంటర్ పరిధిలో గల బవాని తండాను ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా డయేరియాతో బాధపడుతున్న బాసి జుగీబాయి (60)అనే వృద్ధురాలిని కలిసి, ఆమె ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు అవసరమైన మందులను అందజేసి, ఫాలోఅప్ చికిత్స నిర్వహించారు.

ఈ పర్యటనలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) పవార్ రవీందర్,హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నీటిని కాచి వడపోసి తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తండా వాసులకు అవగాహన కల్పించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, 4, మే (ప్రజా జ్యోతి) :** ఈ నెల 10 న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనఆగ్రహ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజుకుమార్ అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యాలయంలో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి మాట్లాడుతూ, జనఆగ్రహ సభకు ప్రధాన అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న నేపథ్యంలో గర్మిళ్ల జోన్ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ క్రమంలో 5వ తేదీన మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహా హారతి, రంగవల్లుల కార్యక్రమాలు నిర్వహించి మహిళలను పెద్ద ఎత్తున సభకు ఆహ్వానించా లని సూచించారు. 6 న బీసీ మోర్చా ఆధ్వర్యంలో వ్యాపారులతో సమావేశంను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి సభకు ఆహ్వానించా లని అన్నారు. 7వ తేదీన దళిత మోర్చా ఆధ్వర్యంలో దళిత బస్తీలను సందర్శించి కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి సభకు ఆహ్వానించాలని తెలిపారు. అలాగే 8వ తేదీన యువ మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సభ విజయవంతానికి విజయ సందేశ ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేసి ప్రతి బూత్ నుండి ఎక్కువ సంఖ్యలో ప్రజలను సభకు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ నాగరాజు, మేరడిగొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, ముచకుర్తి మేఘా కిషోర్, ప్రేమ్ సింగ్, రాజమౌళి, కల్వరి కుమార్, రాజబాబు, నల్ల రవి, కూనరాపు రమేష్, చంద్రమౌళి రెడ్డి, నల్లపు రమేష్, అకిరెడ్డి వెంకటేష్, జిల్లాల తిరుపతి, వెంకటేశం, రాజన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## దోరేపల్లి గ్రామంలో కాడాప్రత్యేక నిధులతో నూతన బోర్ ఏర్పాటు

మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే04: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని దోరేపల్లి గ్రామంలో కడా ప్రత్యేక నిధులతో నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 3, 4



వార్డుల పరిధిలోని మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో బోర్ వేసి కొత్త మోటార్‌ను అమర్చారు.బోర్‌వెల్‌లో నీరు పుష్కలంగా రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బోర్‌వెల్ వల్ల స్థానికులకు తాగునీటి సమస్య కొంతవరకు తీరనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. నవిత అశోక్ గౌడ్, ఉపసర్పంచ్ కే. నరేష్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలేష్, హనుమంతు, గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ చారి, పార్టీ కార్యకర్తలు మౌలానా, బసంత్ రెడ్డి, మల్లప్పతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 19 ఫిర్యాదులు

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను

నారాయణపేట ప్రతినిధి, మే 04, ప్రజాజ్యోతి: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించా



లని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి. హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజనల్ సాయి ప్రజావాణి కార్యక్రమం

నారాయణపేట ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి: జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమం ఆర్డిఓ కార్యాలయం నారాయణపేట నందు









ఆర్డిఓగారి యొక్క నేతృత్వంలో అన్ని డిపార్ట్మెంట్ల డివిజనల్ అధికారుల తోటి ప్రారంభమైంది ఇట్టి కార్యక్రమానికి అన్ని డిపార్ట్మెంట్ డివిజనల్ స్థాయి అధికారులతో పాటు ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది ఈరోజు ప్రజావాణిలో మొత్తం ఆరు 6 దరఖాస్తులు వివిధ సమస్యల మీద తీసుకోవడం జరిగింది వాటిని వెంటనే సి జి జి ఆన్లైన్ ప్రోటల్ ద్వారా సంబంధిత డిపార్ట్మెంట్లకు వాటిని ఆన్లైన్ ద్వారా ఫార్వర్డ్ చేసి వెంటనే వాటిని విచారణ చేసి నివేదిక సమర్పించమనీ సంబందించిన డిపార్ట్మెంట్ కు తెలియజేయడం జరిగింది

# అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోళ్లపై ఫోకస్

### – రోజుకు 5–6 వేల టన్నుల వడ్లు కొనుగోలు లక్ష్యం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 4 (ప్రజాజ్యోతి): జిల్లాలో ఎప్పుడైనా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం తడిచిపోకుండా





రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ప్రతి రోజు కనీసం 5–6 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల వరి తడిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, రైతులు నష్టపోకుండా కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గత రెండు సీజన్లలో కొనుగోళ్లు విజయవంతంగా జరిగాయని, ఈసారి కూడా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన, కొనుగోలు చేసిన, మిగిలిన, మిల్లులకు తరలించిన వడ్ల వివరాలను రోజువారీగా నివేదిక ఇవ్వాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వడ్లు తడవకుండా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన వడ్లను వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, అక్కడ అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ట్రాన్స్పోర్ట్



కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం లారీలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వడ్లు కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని డీసీవో, డీఆర్‌డీఓ అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లో కొనుగోలు ప్రక్రియను సీరియస్‌గా తీసుకుని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, డీఆర్‌డీఓ ఉమాదేవి, సివిల్ సప్లై డీఎం ఆంజనేయులు, డీసీవో బి.రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేల సంరక్షణపై అవగాహన అవసరం

### – సమతుల ఎరువుల వాడకంతోనే భూమి ఆరోగ్యం మెరుగుదల
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు

వనపర్తి, మే 4 (ప్రజాజ్యోతి): రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల ఎరువుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి క్లస్టర్ పరిధిలోని అంకురు గ్రామ రైతు



వేదికలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తరచుగా మట్టి నమూనాల పరీక్షలు చేయించుకుని భూమి ఆరోగ్యాన్ని అంచనా వేసుకోవాలని సూచించారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా పంటల దిగుబడి పెరగడమే కాకుండా భూమి దీర్ఘకాలిక ఉత్పాదకత కూడా కాపాడబడుతుందని చెప్పారు. ప్రతి రైతు మట్టి ఆరోగ్య కార్డు పొందాలని, దానిని వినియోగించి సరైన ఎరువుల వినియోగం చేపట్టాలని తెలిపారు. అధికంగా యూరియా వినియోగం భూమి ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించిన కలెక్టర్, సమతుల్య ఎరువుల వినియోగం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఐదుగురు రైతులకు మట్టి ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. మిగతా రైతులు కూడా త్వరలోనే కార్డులు పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేవీకే మదనాపురం సీనియర్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు భూమికి అవసరమైన పోషకాలను మాత్రమే అందించాలన్నారు. అధిక ఎరువుల వినియోగం ప్రమాదకరమని, యూరియా వినియోగాన్ని తగ్గించి పచ్చి ఎరువులు, జీవ ఎరువులను ఉపయోగించాలని సూచించారు. రెండు నెలలకొకసారి మట్టి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సరైన ఎరువుల మోతాదును నిర్ణయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్కెటింగ్ శాఖ డీడీ ప్రసాదరావు, మార్కెటింగ్ డీఎం స్వరణ్ సింగ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, సర్పంచులు, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారమే ప్రధాన లక్ష్యం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల మే 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి,వారి వినతులను స్వీకరించి,అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, ఫిర్యాదుదారుల్లో పోలీస్ శాఖపై నమ్మకం,భరోసా పెంపొందేలా వ్యవహరించాలని అన్నారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా



అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు.సోమవారం స్వీకరించిన ఫిర్యాదుల్లో మొక్కజొన్న పంట కాలిపోయిన అంశం-01,భర్తల వేధింపులు-02,గొడవలు-02,భూ వివాదాలు-02,ఇతర అంశాలు-04,మొత్తం 11 ఫిర్యాదులు నమోదయ్యాయి.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్



రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.మండల స్థాయిలోనే ఫిర్యాదులను పరిష్కరిస్తే చిన్న సమస్యల కోసం ప్రజలు కలెక్టరేట్ వరకు రావాల్సిన అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం డివిజన్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున,ప్రజలు అక్కడ కూడా తమ అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు.ఈ సోమవారం కలెక్టరేట్ ప్రజావాణికి మొత్తం 47 అర్జీలు అందినట్లు వెల్లడించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడుతూ,జనాభా గణనలో భాగంగా ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ నుంచి కనీసం వంద మంది ఈ ప్రక్రియలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సర్పంచులు,వార్డు సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు తమ వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని,ఈ విషయంలో సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేసేందుకు శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసానికి పూర్తి సహకారం

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి: నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమాజంలో శాంతి, భద్రతలను బలోపేతం చేయడంలో భాగంగా జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టులతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఐపీఎస్ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. 2018 సంవత్సరం సెప్టెంబర్ నెలలో మక్తల్ మండలం, జక్లేర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ @ భగత్ సింగ్ వయస్సు 29 సం. భార్య గద్వాల కు చెందిన భవాని అలియాస్ సుగుణ వయస్సు 27 సం. లు మావోయిస్టు దళంలో చేరి చత్తీస్ గడ్







అడవుల్లో ఉండి, అక్కడే వివాహం చేసుకుని జీవనం సాగించారు. అనంతరం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో, మార్చి 03, 2026 న హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మాజీ డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో లొంగిపోయి, జనజీవన స్రవంతిలోకి చేరారు. ఈ నేపథ్యంలో నేడు వారు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారికి ఒక నెలకు సరిపడా అవసరమైన నిత్యావసర సరుకులను క్వింటాల్ (బియ్యం, వంట పాత్రలు,కుక్కర్) అందజేశారు. అలాగే వారు భవిష్యత్తులో చేయాలనుకుంటున్న ఉపాధి, జీవన మార్గం గురించి ఆలోచించుకుని, ఒక నెల తర్వాత మళ్లీ కలవాలని సూచించారు. వారి పునరావాసానికి పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ... మావోయిస్టు దళాన్ని విడిచి జనజీవన స్రవంతిలోకి రావడం మంచి నిర్ణయమని, ఇకపై సమాజంతో కలిసిమెలిసి జీవిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలైన బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అనర్థాలను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. అలాగే బీద ప్రజలకు సహాయం చేయడం, కుటుంబ సభ్యులతో సఖ్యతగా జీవించడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డి ఏ ఆర్ )ఎం.డి. రియాజ్ హుల్ హక్, ఎస్బి ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

నాగర్ కర్నూల్ మే 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ, జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రజల నుంచి 35, అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టరు మాట్లాడుతూ. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. జావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు తెలిపారు..
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల ప్రజల దాహార్తికి ఎవరూ బాధ్యత వహించరా..?

– చేతి పంపుల మరమ్మతులు ఎప్పుడో..?




**పర్వతగిరి, మే 04 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. ఇస్లావత్ తండా, ధరంసోత్ తండా, భూక్యా తండా, మూడు తండా, మూడు బీచార్యి తండా, మంగళి బోడు తండాల్లో ఉన్న చేతి పంపులు నెలలుగా పనికిరాకపోయినా మరమ్మతులు మాత్రం జరగడం లేదు. ప్రతి తండాలో రెండు నుంచి మూడు చేతి పంపులు ఉన్నప్పటికీ అవి రిపేర్‌కు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలో బాటసారులు, ప్రయాణికులు తాగునీరు దొరక్క అల్లాడుతున్నారు. మిషన్ భగీరథ నీరు వస్తున్నా అది సరిపోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ నుంచే ఎండలు మండిపోతుండగా, మే నెలలో కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రం కూడా ఈసారి కనిపించకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే అధికారులు మాత్రం మౌనం పాటించడం ఆగ్రహానికి కారణమవుతోంది. ఇప్పటికైనా స్పందించి వెంటనే చేతి పంపులను మరమ్మతు చేసి, చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

– 5 లక్షలు అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
– ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేత



**నర్సంపేట మే 4(ప్రజా జ్యోతి) :** ఇటీవల ఆర్టీసీ సమ్మె సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే తరపున వారి సోదరుడు అజయ్ రెడ్డి వారి కుటుంబానికి సంబంధిత నగదును అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్, రాష్ట్ర యువ నాయకులు పడిదల నవీన్ రావు,మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ వీణ విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,నర్సంపేట మండల ఉపాధ్యక్షులు గజ్జిరాజు, మధు, రాజు, నల్లబెల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, పట్టణ నాయకులు మండల నాయకులు రాము, గాని శ్రీనివాస్, గిరిగాని రమేష్, జిజ్జుల కార్తీక్, ఆర్టీసీ ఉద్యోగులు రూపిక సుమన్, కే రంగయ్య, మోహన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



**రాయపర్తి మే 4 ప్రజా జ్యోతి :** ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసి ధాన్యం పండించిన రైతన్నలను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాయపర్తి, తిరుమలాయ పెల్లి, జయరామ్ తండా, ఉకల్, గణేష్ కుంట తండాలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాలు చెత్తాచెదారం లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ధాన్యం కాంటాలు ఆయన రెండు మూడు రోజుల్లో వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని పని ప్రదేశంలో సదుపాయాలు కల్పించాలని రైతులకు ఇబ్బందులను గురిచే వద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మహబూబ్నగర్ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయా గ్రామాల సర్పంచులు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి 'అడ్డం'..ఆడబిడ్డల 'పెత్తనం'..కుమారుల కన్నీరు..!



- ఆస్తి పంపకాలు జరిగినా ఆగని వేధింపులు
- తల్లి మరణాన్ని దాచిపెట్టి ఆఖరి చూపు దక్కకుండా కుట్ర
- తండ్రిని అడ్డుపెట్టుకుని అక్కబావల రాజకీయాలు
- ఎం.ఆర్.ఓకు విన్నవించుకున్న బోనగాని సోదరులు

**సంగెం, మే 04 (ప్రజాజ్యోతి) :** కన్నతండ్రిని దైవంగా భావించి, అడిగినవన్నీ సమకూర్చిన కుమారులకు ఆ తండ్రే శత్రువుగా మారిన ఘటన సంగెం మండలం లోహిత గ్రామంలో సంచలనంగా మారింది.దీని వెనుక ఆడబిడ్డల ప్రలోభాలు, కుట్రలు ఉన్నాయని బాధితులు బోనగాని వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ వాపోతున్నారు.తమ తండ్రి బోనగాని వీరమల్లును కొందరు స్వార్థపరులు తప్పుదోవ పట్టించి,తమను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని బాధితులు సోమవారం సంగెం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

**గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కారం..అయినా తీరని వేదన :** గతంలో కుటుంబంలో వచ్చిన మనస్పర్థల దృష్ట్యా 2020 ఏప్రిల్ 27న అప్పటి సర్పంచ్, ఎంపిటిసి గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. తండ్రి పోషణ కోసం కుమారులు ఒక ఎకరం భూమిని, నివాసం కోసం 150 గజాల స్థలాన్ని,అలాగే నగదును అప్పగించారు.ఈ మేరకు స్టాంప్ పేపర్లపై అగ్రిమెంట్ కూడా రాసుకున్నారు.అంతా సద్దుమణిగింది అనుకుంటున్న తరుణంలో, మళ్ళీ అక్కబావలు ప్రవేశించి తండ్రిని రెచ్చగొడుతున్నారని బాధితులు తెలిపారు.

**తల్లి మరణాన్ని దాచిపెట్టి..కన్నపేగుకు తీరని అన్యాయం :** తమ తల్లి అనారోగ్యంతో ఉన్నప్పుడు గానీ,మరణించినప్పుడు గానీ తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని కుమారులు కన్నీరు పెట్టుకున్నారు.తల్లి మరణ వార్తను దాచిపెట్టి,ఆఖరి చూపు కూడా దక్కకుండా చేసిన అక్కబావల తీరుపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.తండ్రిని తమ వద్దకు రానివ్వకుండా బందీగా ఉంచుకొని,ఆయన పేరుతో కలెక్టర్,ఆర్డీఓ పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు. అధికారులకు విన్నపం: "మా తండ్రిని మాకు అప్పగించండి" మా తండ్రిపై మాకు ఎలాంటి ద్వేషం లేదు, ఆయన్ని మేమే కళ్ళకు అద్దుకుని చూసుకుంటాం.కానీ ఇతరుల మాటలు విని ఆయన చేస్తున్న ఆరోపణలు మమ్మల్ని కుంగదీస్తున్నాయి" అని కుమారులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి,పరాయి వ్యక్తుల ప్రమేయం లేకుండా తమ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాలు రైతు దోపిడి కేంద్రాలుగా మారాయి




మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 04, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. దీంతో రైతులు 20 నుంచి 30 రోజులపాటు మార్కెట్ యార్డుల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. నిబంధనల పేరుతో పరిమితంగా కొనుగోళ్లు జరపడం వల్ల దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసి, మళ్లీ అధికారులతో కుమ్మక్కై అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. రవాణా, హమాలీ తదితర ఖర్చుల పేరిట రైతులపై అదనపు భారం మోపుతున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని పేర్కొన్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే రైతులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.అలాగే, ఎల్లుండి నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై నిరసనకు మద్దతు తెలపాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధాశ్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాయిని




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 04, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ మరియు జిల్లా సంక్షేమ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించనున్న వృద్ధాశ్రమం కోసం కాజీపేట్ మండలం, సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ కేటాయించారు.ఆ స్థలంలో సోమవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మొక్కల నాటకం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ స్థలంలో త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి వృద్ధాశ్రమాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్వరలోనే వృద్ధాశ్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ వృద్ధాశ్రమం కోసం భూమి కేటాయించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.పి.విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, హనుమకొండ రెడ్ క్రాస్ ప్యాట్రన్ పొన్నాల రామ్మోహన్, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం.విశ్వజ, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంఆర్ఓ రాజు, కాజీపేట్ పోలీసు సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కు ఘన నివాళులర్పించిన మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**నర్సంపేట మే 4 (ప్రజాజ్యోతి) :** నర్సంపేటలో ఆత్మ హత్య చేసుకున్న ఆర్టీసి ఉద్యోగి కోల శంకర్ గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం నర్సంపేట మండలం ముతోజీ పేట గ్రామం లో సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై కీశే.శంకర్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ తనతో పాటు తన ఆర్టీసి కార్మికుల న్యాయమైన కోర్కెలు తీరాలంటే తన చావు తోనే సాధ్యమని బావించి పెట్రోల్ పోసుకొని నిప్పం టించుకోవడం జరిగిందన్నారు.శంకర్ గౌడ్ మరణంతో ఆయన కుటుంబం వీదిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మ బలిధానం చేసుకున్న శంకర్ గౌడ్ కు ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రతి హామీలు నెర వేరె వరకు మోకుదెబ్బ అండగా నిలుస్తుందని రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మన తెలంగాణ వరంగల్ జిల్లా ఉమ్మడి బ్యూరో కామగోని శ్రీనివాస్ గౌడ్,చెన్నారావుపేట మండలం మోకుదెబ్బ అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,ఆర్టిసి జేఏసీ నాయకులు వేముల రవి గౌడ్,బీసీ జిల్లా నాయకులు దేగల శ్రీనవాస్,ముతోజిపేట గౌడ సంఘం అధ్యక్షులు దుపటి కనుకయ్య గౌడ్,మండ రాజు, గౌడ్ బూర సుమన్ గౌడ్, బూర వెంకటేశ్వర్లు గౌడ్,కృష్ణమూర్తి గౌడ్,మండ మహేందర్ గౌడ్,బూర బుచ్చి రాములు గౌడ్,కోల వీరాస్వామీ గౌడ్,దుపటి ఆనంద్ గౌడ్,సాంబయ,సాంబయ్య గౌడ్,పస్తశీ కృష్ణ,పిట్టల కుమార్,సామల అనిల్,నాగేల్లి దిలీప్ గౌడ్,కుంటమల్ల అరవింద్,తండ వెంకన్న గౌడ్,రవితేజ గౌడ్,బొమ్మగాని శ్యాం గౌడ్,నారాగోని మోహన్ గౌడ్,బొమ్మగాని రవీగౌడ్,వీరన్న గౌడ్,పిట్టల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



**పర్వతగిరి, మే 04 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం గుగులోత్ తండాలో చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ శ్రీనివాస్ నాయక్ స్థానిక సర్పంచ్ గోగులోత్ గమ్మి చక్రంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి, వరంగల్ డిక్లరేషన్ హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ మోతిలాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చందు, సీనియర్ నాయకులు వీరన్న, గణేష్, భద్రాసింగ్, రమేష్, స్వామి తదితరులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, హమాలి కార్మికులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**హసన్‌పర్తి, మే 4(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కేంద్రంగా ఈ నెల 6న నిర్వహించనున్న రైతు మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను రహదారులు–భవనాల శాఖ మాజీ అధ్యక్షుడు మెట్టు శ్రీను విడుదల చేశారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డా. బండి రజిని కుమార్, 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మాజీ ఆత్మ కమిటీ అధ్యక్షుడు కందుకూరి చంద్ర మోహన్, పాక్స్ ఉపాధ్యక్షుడు పాడి మల్లారెడ్డి, మాజీ నిర్వాహకులు భగవాన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కుమారస్వామి, మాజీ సర్పంచ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు. రైతు మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, వివిధ స్థాయి నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల దాహార్తి తీరుస్తున్న నూక సురేష్ కుమార్

నాటి నుండి నేటి వరకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**పరకాల, మే 04, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లో సాయి గీతా కిరాణం యజమాని నూక సురేష్ కుమార్ ప్రజలకు దాహార్తి తీర్చాలని నేపథ్యంలో ఏప్రిల్ నెల ప్రారంభం నుండి నేటి వరకు అంగడి బజార్ నుండి వెళ్లే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. ప్రతిరోజు అంగడి బజార్ కు వెళ్లే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతున్నది. దంచి కొడుతున్న ఎండలను చూసి ప్రజల పై ప్రేమతో మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేస్తున్న సాయి గీత కిరాణం యజమాని సురేష్ కుమార్ ను పలువురు అభినందిస్తూ దీవిస్తున్నారు. ఒకవైపు పక్క వారికే సహాయం చేయని ఈ రోజులలో మండుతున్న ఎండలను చూసి సాయి గీతా కిరాణం యజమాని అంగడి బజార్ నుండి వెళ్లే ప్రతి ఒక్కరికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం చాలా గొప్ప గర్వకారణమని కొనియాడుతున్నారు.

## సీతానాగారం గ్రామానికి బస్సు సౌకర్యం ప్రారంభం



**హసన్‌పర్తి, మే 4(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం సీతానాగారం గ్రామస్థుల చిరకాల కోరిక నెరవేరింది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యాన్ని సంబంధిత అధికారులు ప్రారంభించారు. ఎన్నికల హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు చొరవతో హన్మకొండ డిపో బస్సును సర్వీసుగా కేటాయించి సోమవారం ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు, సాయంత్రం 5:30 గంటలకు హన్మకొండ నుంచి రెండు ట్రిప్పులు నడవనున్నది. రవాణా సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు, అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం



**పరకాల, మే 04, (ప్రజాజ్యోతి) :** ఎక్సైజ్ స్టేషన్ పరకాలలో వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో.ఒ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశను ప్రకారం తేదీ.06.5.2026 (బుధవారం) రోజున ఉదయం 9:00 గంటలకు ప్రో.ఒ ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడునని పరకాల ఎక్సైజ్ పి.తాతాజీ ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగినవారు ప్రో.ఒ ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## కరెంటు లైన్ కు స్తంభాలు ఏర్పాటు



ప్రమాదకరంగా కరెంటు లైన్ కథనానికి స్పందన

ఆలేరు మే 4 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రాఘవపురం గ్రామంలో 11 కె.వి లైన్ ప్రమాదకరంగా ఉంది అని సోమవారం ప్రజా జ్యోతి పత్రికలో వెలువడటంతో ఆలేరు విద్యుత్ అధికారి స్పందించి రెండు కరెంటు స్తంభాలను పంపించి వెంటనే నాటించారు. అందుకు గ్రామ సర్పంచ్ పరిధి మమత సంతోష్ పత్రికా విలేకరుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోత్కూర్ ప్రధాన కూడళ్ళలో బస్సు షెల్టర్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

మోత్కూరు, మే 4 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో బస్సు షెల్టర్లు టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ప్రధాన కూడళ్ల వద్ద బస్సు షెల్టర్స్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా టాయిలెట్స్ లేక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి బస్సు షెల్టర్లు, టాయిలెట్స్ నిర్మించాలని కోరారు.

## తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి పై అవగాహన

ఆలేరు మే 4 ప్రజా జ్యోతి : తక్కువ యూరియా వాడకం పంటల మార్పిడి సేంద్రీయ వ్యవసాయం పచ్చిరొట్ట పంటల సాగు నేల ఆరోగ్యం రసాయన మందులు ఎలా వాడాలో సమగ్ర సస్యరక్షణ చర్యలు వంటి వివిధ అంశాల పైన రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరామిరెడ్డి అవగాహన కల్పించారు.




సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం రైతు వేదిక యందు సమావేశం అదేవిధంగా గుండ్లగూడం కొలనుపాక సారాజుపేట గౌరనకొండ రైతు వేదికలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు తన కుటుంబానికి సరిపడా ధాన్యాన్ని మరియు కూరగాయలను సేంద్రియ పద్ధతిలో పండించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న వరి రకాల అయిన బిపిటి 5204, ఆర్.ఎన్.ఆర్ 15048 కేఎన్ఎం 16 38, జేజిఎల్ 17 9 8, జైశ్రీరామ్, హెచ్ఎంటి, డబల్ జి ఎల్ 44, డబుల్ జి ఎల్ 1962, వంగడాలను సాగు చేయాలని సూచించారు. భూసార పరీక్ష కోసం మట్టి నమూనా తీసే విధానాన్ని ప్రదర్శించి భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలని రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో మురళి, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఏఈఓ పవన్ కళ్యాణ్, పిఎసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు గ్రామ సర్పంచ్ కుమారస్వామి, శ్రీనివాసపురం సర్పంచ్ శోభన్ బాబు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ వ్యక్తులతో పనులు నిర్వహించకూడదు

విద్యుత్ ఉద్యోగులు భద్రత ప్రమానాలు పాటించాలి

విద్యుత్ ఎస్ ఈ సురేష్

భువనగిరి, మే 4(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని వైఎస్సార్, గార్డెన్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కార్య క్రమంలో భాగంగా విద్యుత్ భద్రత, వారోత్సవాలుఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి యాదాద్రి సర్కిల్ ఎస్,ఈ కే.సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులు మరియు సబ్ స్టేషన్ ఆపరేటర్లు తప్పని సరిగా భద్రతా పరికరాలను వినియోగిం చాలని సూచించారు.అలాగే, రైతులకు,ఎల్.సి (లైన్ క్లియర్) ఇవ్వకుండా పని చేయరాదని,విద్యుత్ శాఖతో సంబంధం లేని వ్యక్తుల ద్వారా పనులు చేయించ కూడదని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, లో వోల్టేజ్ సమస్యలు తలెత్త కుండా,ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డి.ఈ. శ్రీ ఎస్. మల్లికార్జున్ భువనగిరి ఏ.డి.ఈ.శ్రీనివాస్ సబ్ డివిజన్ ఏ.ఈ లు బిక్షపతి,వెంకటేశ్వర్లు శ్రీసాయికృష్ణ,మరియు ఇతర ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## పాలకవీడు తహసీల్దార్ గా ప్రమీల



పాలకవీడు,మే04(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండలం తహసీల్దార్ గా ప్రమీల సోమవారం రోజు భాద్యతలు స్వీకరించారు. ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లాలో తహసీల్దార్ గా పని చేశారు బదిలీ పై నాగర్ కర్నూల్ నుండి పాలకవీడు కి రావడం జరిగింది.ఇక్కడ ఇంచార్జి తహసీల్దార్ గా పని చేస్తున్న కమలాకర్ సూర్యాపేట కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

ఆలేరు మే 4 ప్రజా జ్యోతి

జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి జిల్లావ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చి , మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధిలోని కే.బి.ఆర్ ఫంక్షణాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 11వ మహాసభ బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కేతావత్ లక్ష్మి అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో ఫామ్ హౌస్ ల పేరుతో, తోటల పేరుతో మళ్లీ కొంతమంది దగ్గరికి వందలాది ఎకరాల భూమి పోగవుతుం దని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పంటలు పండే భూములను కూడా పడవ పెట్టి ఆహార కొరతను కూడా సృష్టిస్తున్నారని విమర్శించారు. నాడు సాయిధ రైతాంగ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో భూస్వాముల భూములు గుంజి పేదలకు పంచారని తెలిపారు. ఇంకా జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను మరియు వివిధ పేర్లతో వందల ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి గుంజి రానున్న కాలంలో పేదలకు పంచుతామని




తెలిపారు. పాలకులు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని గత 20 సంవత్సరాలుగా కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా కూలీల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 వందల రూపాయలకు ఇచ్చే విధంగా చట్టం చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి కూలీలకు పని దొరకడం లేదని ఉపాధి హామీ 200 రోజుల పని దినాలు కల్పించాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీల, ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమి, కూలీ, ఉపాధి, సంక్షేమం, వివక్షత లాంటి సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి పౌలు పాల్గొని మాట్లాడిన అనంతరం 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి పౌలు ఉపాధ్యక్షులుగా కేతావత్ లక్ష్మి, పుట్టల రత్నం, చెక్కిళ ఉపెంద్ర, సహాయ కార్యదర్శిగా సైదాపురం నరసయ్య, ఎలగందుల రాములు, గ్యార అండాలు, ఈరసరపు ఆంజనేయులు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గ్యార భాస్కర్, కోళ్ల సదానందం, శ్రీనివాస్, చెక్కిళ్ళ అంజమ్మ, గౌరమ్మ, కలమ్మ, లక్ష్మయ్య, ఉప్పలయ్య, సుధాకర్, రత్నం, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

### బారదాన, లారీల కొరతను వెంటనే పరిష్కరించాలి

ఆలేరు మే 4 ప్రజా జ్యోతి: వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని భారదాన లారీల కొరతను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ను ను సిపిఎం ఆలేరు



పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు మార్కెట్లో గత 15 రోజులకు పైగా వడ్లు పోసినప్పటికీ ఇప్పటివరకు కాంట కాలేదని నిన్నటి వరకు భారదాన కొరత వల్ల రైతులు ఎదురుచూశారని ఇప్పుడు లారీల సమస్య వల్ల అంతంత మాత్రమే వడ్లు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మార్కెట్లో వచ్చిన వడ్లు తూకం అయి మిల్లుకు పోకుండా మార్కెట్లోనే ఉండడం వలన అనేక మంది రైతులు రోజు వచ్చి స్థలం లేకపోవడం వలన తమ కల్లాలలోనే వడ్లు పోసుకొని ఎదురు చూస్తున్నారని మార్కెట్లో స్థలం లేకుండా పోవడం వలన ఇక్కడికి తీసుకురాగా కల్లాలలోనే వడ్లు పోసి ఎదురుచూస్తున్నారని అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో అనుకోకుండా వర్షం పడి రైతులు ఆరుగాలం కష్టపడ్డ శ్రమ వరద నీటి పాలు అవుతుందని దిన దిన గండంగా కాలం గడుపుతున్నారని అన్నారు మార్కెట్లో రైతులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలేరు మార్కెట్ యార్డులో వచ్చే ధాన్యం కి సరిపోను సీసీ లేకపోవడం వలన మార్కెట్ అంతా గుంతలు గుంతలు ఉందని ఈ పరిస్థితుల్లో గడ్డి వర్షం వస్తే మార్కెట్ కు వచ్చిన వరి ఇక్కడే మొల్కెత్తే పరిస్థితి ఉందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి ఆలేరు మార్కెట్ యార్డ్ కు సరిపోను సీసీ ని ఏర్పాటు చేసి రైతుల శ్రమను ధాన్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ ,సిఐటియు నాయకులు మొరిగాడి రమేష్, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్ ,మొరిగాడి అశోక్, రైతులు ఇక్కిరి కొమరయ్య, పూల మహేందర్, బి పాపిరెడ్డి, లక్కాకుల రమేష్, గాదరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## లారీల కొరతతో నిలిచిపోతున్న ధాన్యం...

### అన్నదాతల అవస్థలు

నాంపల్లి,మే,04(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 1000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు పీఎసీఎస్ ఇన్చార్జి సెక్రెటరీ నితీష్ చంద్ర పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో లారీల కొరత ఉందని, గత నాలుగు రోజులుగా లారీలు రావడం లేదని, రోజుకు రెండు లారీలు వస్తే పది రోజుల్లో ధాన్యం పూర్తవుతుందని నిర్వాహకులు తెలిపారు. అధికారులు లారీలను పంపించాలని రైతులు కోరుతున్నారు. మండల కేంద్రంలో ఐకీపీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు



3692 ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 13,000 క్వింటాల ధాన్యం మార్కెట్లో ఉందని వెలుగు సీసీ వెంకట రమణ అన్నారు. ఈ కేంద్రంలో నాలుగు లారీలు లోడై మిల్లర్ల వద్దకు వెళ్లగా అక్కడి నుండి తిరిగి రావడానికి నాలుగు రోజుల సమయం పడుతుందన్నారు. అలాగే మండలంలోని హక పెద్దాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 20లారీలు మిల్లులకు పంపించినట్లు సెంటర్ ఇంచార్జి డాక్టర్ గాలెంక విజయ్ కుమార్ తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రంలో లారీల ,బస్తాల సమస్యలు ఏమి లేవన్నారు. మండల కేంద్రంలో ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 3000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, మరో 10,000 క్వింటాళ్ల ధాన్యం మార్కెట్లో ఉందని కొనుగోలు కేంద్ర ఇన్చార్జి పురుషోత్తం తెలిపారు. అన్నదాతలు ధాన్యం తెచ్చి గత 20 రోజులు అవుతుంది. ఇంతవరకు తన ధాన్యం కొనుగోలు చేయలేదని ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి లారీల కొరత తీర్చాలని రైతులు వేడుకుంటున్నారు.

### లారీల కొరత లేకుండా చూడాలి



గత 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యం నిలిచిపోయాయని నాంపల్లి నివాసి పల్లా పర్వత్ రెడ్డి చెప్పారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏ ర్పడింద న్నారు. లారీల కొరత ఉందని నిర్వాహకులు చెప్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలను పంపించాలని కోరారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పాలడుగు సర్పంచ్ అంతటి భగవంతు

మోత్కూరు, మే 4 (ప్రజా జ్యోతి): గత సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన అంతటి భగవంతు సోమవారం హైద్రాబాదులో



తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ నివాసంలో కలుసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలడుగు కాంగ్రెస్ పార్టీలో కమిట్మెంట్తో పనిచేస్తున్న కార్యకర్తల పట్ల హర్షిస్తూ, గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో తన ముద్ర చూపిస్తూ అన్ని గ్రామాలలో కెల్ల అధిక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

గ్రామం మీదుగా నేషనల్ రోడ్డు వెళ్ళుచున్న కారణంగా అవతలి, ఇవతలి వైపు ప్రజలకు ఇబ్బందిని గుర్తిస్తూ అతి త్వరలోనే కొత్త వాటర్ ప్లాంట్ పనులు జరుగుతాయని తెలియజేశారు. సర్పంచ్ అంతటి భగవంతు మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికలలో కొన్ని అనివార్య కారణాల వలన రెబల్ అభ్యర్థిగా పోటీలో నిలవాల్సి వచ్చిందని, గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తగా పని చేశానని, తమ గ్రామ ప్రజల అభీష్టం మేరకు సర్పంచ్ పదవి వరించినందుకు బాధ్యతతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య,మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యాస నర్సిరెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొంపల్లి గోరయ్య, యూత్ అధ్యక్షులు కొంపల్లి రమేష్ , సీనియర్ నాయకులు ముక్కముల గంగుమల్లు, మిడిదొడ్డి బిక్షం, బొంత కిష్టయ్య, ఆళ్ల సోమప్ప, కొసన ఉప్పలయ్య, మర్రిపెల్లి ఉప్పలయ్య, బొడిగె మచ్చగిరి, కొంపల్లి రాజారత్నం, శివరాత్రి వెంకన్న, సింగిరెడ్డి వెంకటరెడ్డి, వెంకన్న, వార్డు సభ్యులు జోరుక బిక్షం, హబీబ్, కొంపల్లి పరశురామ్ ,యాస శ్రీకాంత్ రెడ్డి, అంతటి ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మోత్కూరు, మే 4 (ప్రజా జ్యోతి): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతువేదిక పాటిమట్ల క్లస్టర్లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలలో భాగంగా "రైతు వారోత్సవాలు" కార్యక్రమం సోమవారం ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు మట్టి ఆరోగ్యం , సమతుల్య ఎరువుల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ మట్టి పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. మట్టి సారాన్ని అంచనా వేసి శాస్త్రీయంగా ఎరువుల వినియోగానికి మార్గదర్శకంగా ఉండే మట్టి ఆరోగ్య కార్డ్ గురించి రైతులకు వివరించారు. మట్టి పరీక్షల ద్వారా నత్రజని, ఫాస్పరస్, పొటాష్, సల్ఫర్, సూక్ష్మ పోషకాలు, ఉదజని సూచిక వంటి అంశాలను తెలుసుకుని, పంటల వారీగా ఎరువుల సిఫార్సులు పొందవచ్చని తెలిపారు. మట్టి నమూనాల సేకరణ విధానం, సరైన సమయం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా దిగుబడి పెంపు, వ్యయ నియంత్రణ సాధ్యమని తెలియజేశారు. అలాగే సమగ్ర ఎరువుల యాజమాన్యం పై అవగాహన కల్పిస్తూ రసాయన, సేంద్రీయ , జీవ ఎరువుల సమతుల్య వినియోగం అవసరాన్ని వివరించారు. దీనికి 4 ఆర్ సూత్రం (సరైన ఎరువు, సరైన మోతాదు, సరైన సమయం, సరైన విధానం) పాటించాలని సూచించారు.




అలాగే గ్రామ స్థాయిలో ఎరువులు, విత్తనాలు సరైన ధరలకు అందుబాటులో ఉండేలా "నిగ్రాని సమితి" పాత్రను వివరించి, రైతులు అక్రమాలను గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సహజ వ్యవసాయం ద్వారా రసాయన రహిత సాగు, తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధ్యమని అన్నారు. జీవామృతం, బీజామృతం వంటి స్థానిక వనరుల వినియోగంపై అవగాహన కల్పించారు. వరి పంటలో నాణ్యమైన సన్న రకాల ప్రోత్సాహం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాల సాగుపై రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ రమా, ఉప సర్పంచ్ దండెబోయిన సత్తయ్య, రైతులు బండ నర్సిరెడ్డి, మోతె రంగారెడ్డి, రచ్చ నర్మద, కురిమేటి యాదయ్య, బండి రవి, అంబటి లక్ష్మయ్య, అంబటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎంపిక

ఆలేరు మే 4 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికలలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించగా కో ఆప్షన్ సభ్యులు ఎంపిక సమావేశం మే 5వ తేదీ మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు ఎంపిక కోసం సమావేశం జరుగుతుందని అందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరవుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# రైతు సంక్షేమం - నేల ఆరోగ్యం మన బాధ్యత

– రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – నేల ఆరోగ్యం పెంపోదించాలి




**వేల్పూర్( ప్రజా జ్యోతి) మే 4** వేల్పూర్ మండలం పడకల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా, ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో పడ్గల్ రైతు వేదిక యందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు రైతు వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త, రైతులు యూరియా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా, పురుగులు ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు ఆఖరి అస్త్రం గా రసాయన మందులు వినియోగించాలని సూచించారు. పంటల్లో సమర్థవంతం గా నీటి వినియోగం, గిరాకి ఉన్న రకాల సాగు గురించి చర్చించడం జరిగింది. బి. రాజు, మండల వ్యవసాయ అధికారి, రైతులు నేల ఆరోగ్య పరిరక్షణ చేయాలని, సమతుల్య ఎరువుల యాజమాన్యం చేపట్టాలని, సేంద్రియ పద్ధతులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందచేశారు. నగేష్, విత్తన ధ్రువీకరణ అధికారి మాట్లాడుతూ నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను ఉపయోగించాలని, అందుబాటులో ఉన్నటువంటి ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తూ పంటకి సేంద్రియ ఎరువులను అందిస్తూ రైతు ఎక్కువ దిగుబడి మరియు నికర ఆదాయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ –బి గంగాధర్, పి.ఎ.సి.ఎస్ మాజీ చైర్మన్ – కే. చిన్నరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి – సాయి రామ రాజు, సుస్థిర వ్యవసాయం సభ్యులు – భార్గవ్, శ్రీకాంత్, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితోనే అధిక లాభాలు




**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే 04 :** ఒకే రకమైన పంటలను సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతులను పాటించడం ద్వారా రైతులు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సోమవారం కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్ పల్లి గ్రామంలో 'రైతు ముంగిట శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకే పంటను పదేపదే వేయడం వల్ల నేలలోని పోషకాలు తగ్గిపోయి, భూసారం దెబ్బతింటుందని తెలిపారు. పంట మార్పిడి చేయడం వల్ల నేల సారం పెరగడమే కాకుండా, చీడపీడల ఉధృతి తగ్గుతుందని, దీనివల్ల ఎరువుల ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. రైతులు తమ వద్ద ఉన్న నీటి సౌకర్యం, మార్కెట్ అవసరాలను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. బి. మంజు భార్గవి, మండల వ్యవసాయ అధికారి టి. రమ్యశ్రీ,, చౌట్ పల్లి గ్రామ సర్పంచ్ మహబూబ్, ఏఈఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుశాంత్ రెడ్డి

# వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 4** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ సుశాంత్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి లక్షణాలు వివరించడం జరిగింది . ఎండలో వెళ్తేనే కాదు వేడిగాలి వేడి వాతావరణం ప్రభావంతో ఇంట్లో ఉన్న వడదెబ్బ తగలొచ్చు ముఖ్యంగా పిల్లలు వృద్ధుల్లో ఇలాంటివి చూస్తుంటాం వయసు మీద పడ్డ వారిలో చాలామంది అధిక రక్తపోటు గుండె కిడ్నీ జబ్బులు మానసిక సమస్యలు ఉన్నవారికి ముప్పు ఎక్కువగా ఉంటుంది పడదెబ్బ తగిలిన వారికి ముందుగా శరీరం చల్లపరిచేలా చూడాలి.వదులైన కాటన్ దుస్తులు వేయాలి తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలి. ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగించాలి మజ్జిగ,ఉప్పు, నిమ్మరసం కలిపిన మజ్జిగ, నీళ్లు, కొబ్బరినీళ్ళయినా ఇవ్వవచ్చు. సూర్యకిరణాలకు వేడిగాలికి గురి కాకూడదు వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు. వేసవికాలంలో నలుపు రంగు దుస్తులు మందంగా ఉండే దుస్తులు ధరించరాదు ఎత్తికి టోపీలు లేకుండా సూర్యకాంతి లో తిరగరాదు ముగ్గురేని వారి వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు.దగ్గరలో వెంటనే చేర్చాలి. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాల ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సేవల

# వేగవంతానికి కంప్యూటర్ల పంపిణీ: జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుండి సరఫరా చేసిన కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 25 మండలాల ఎంపీడీఓలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఉపాధి హామీ పథకంలో పారదర్శకత, వేగవంతమైన సేవల కోసం ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది మస్టర్లు, మెజర్‌మెంట్ బుక్‌లు, బిల్లులు ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయాలి. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా ఈ కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలి" అని ఆదేశించారు.జిల్లాలోని 25 మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధి హామీ విభాగాల వినియోగం కోసం ఈ కంప్యూటర్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, జిల్లా జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్డీఓ ఎం. సురేందర్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ రెడ్డి

– ప్రతిపక్షాల కల్లి బొల్లి మాటలు విని రైతులు ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు.



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి మే 4** డిచ్పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో అండగా ఉన్నదని ఈ ఏడాది జిల్లాలో సుమారు 4 లక్షల 35 వేల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, జిల్లాలో ఐకెపి, సొసైటీ ల ద్వారా మొత్తం 737 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసి నాలుగు లక్షల పదివేల ఎనిమిది వందల 35 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటివరకు సుమారు 45,350 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు, ఇప్పటికే 24 వేల 3 వందల నలభై రెండు మంది రైతులకు 5 వందల 11 కోట్ల 25 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేయడం జరిగిందని, ప్రతిరోజు 60 నుంచి 70 కోట్లు రైతులకు ధాన్యం డబ్బులు వారి వారి ఖాతాలలో ప్రతిరోజు జమ చేస్తున్నామన్నారు. రైతుల వద్ద నుంచి దొడ్డు రకాలు కొనుగోలు చేయడానికి కొంత సమయం ఆలస్యమైందని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వమేనని దొడ్డు రకాల కొనుగోలుకు అనుమతి ఇవ్వలేదని కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన తర్వాతనే కేంద్రం అనుమతితోనే దొడ్డు రకాలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతుల కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని .జిల్లాలో మొత్తం 32 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. కేంద్ర ప్రభుత్వం పసుపు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని గతంలో 2008 వ సంవత్సరంలో పసుపు క్వింటాలుకు 16,000 పలికిందని 2026 లో కూడా అదే ధర అంటే రైతులు ఎంత మేరకు నష్టపోతున్నారని, నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన తరువాత లాభాల బాటలో ఉండాలి కానీ పసుపు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నాగేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్ , మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నరసయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ధర్మ గౌడ్, డాక్టర్ షాదుల్లా, యాదగిరి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంగారెడ్డి, న్యాస రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ సాయిలు, సీనియర్ నాయకులు రాజారామ్, శ్రీనివాస్ గౌడ్,

# పదోన్నతులతో పెరగనున్న బాధ్యత రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలి

– నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి – స్వయంగా పదోన్నతి పట్టీలను అలంకరించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)** పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పేర్కొన్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బందికి పదోన్నతులు లభించాయి. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం పోలీసు శాఖలో ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.కానిస్టేబుల్ స్థాయి నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వారిలో దోమకొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన సిహెచ్. రజినీకాంత్, సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్.మురళి మోహన్, దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్. శ్రీనివాస్, నసురులాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎన్. హరిచంద్ర, బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెచ్. కిషన్, సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు చెందిన జే. గణపతి, మైసయ్య మరియు బిచ్కుంద పోలీస్ స్టేషన్‌కు చెందిన కే. జీవన్ ఉన్నారు. అలాగే కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ఎల్లారెడ్డి హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) గా పదోన్నతి పొందారు. ఈ పదోన్నతి వారి సుదీర్ఘ సేవలకు మరియు నిరంతర శ్రమకు దక్కిన గుర్తింపుగా జిల్లా ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. సిబ్బంది అందరూ ఇదే స్ఫూర్తితో తమ విధులను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ వారికి కొత్త హోదా చిహ్నాలను స్వయంగా అలంకరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, "పదోన్నతులు కేవలం హోదాను మాత్రమే పెంచవని, బాధ్యతలను కూడా రెట్టింపు చేస్తాయి. మీరు ఇప్పటివరకు చూపిన ప్రతిభ, అంకితభావం భవిష్యత్తులోనూ కొనసాగించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణే మన ప్రధాన ధ్యేయమని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని దిశానిర్దేశం చేశారు.

# మట్టి నమూనాల సేకరణ ప్రాముఖ్యత ఇవ్వాలి: ఏవో శ్రీకాంత్




**ఇందల్వాయి(ప్రజా జ్యోతి) మే. 4** ఇందల్వాయి రైతు వేదికలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో మట్టి నమూనాల సేకరణ ప్రాముఖ్యత , సరైన పద్ధతిలో మట్టి నమూనాలు ఎలా సేకరించాలి అనే అంశాలపై విపులంగా వివరించారు. అలాగే రాబోయే వానాకాలంలో సాగు చేయాల్సిన వరి రకాల గురించి రైతులకు సూచనలు ఇవ్వబడింది. ఈ కార్యక్రమానికి ఉప వ్యవసాయ సంచాలకులు శ్రీమతి పద్మావతి గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కోటేశ్వరరావు గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీ శ్రీకాంత్ గారు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రకాష్ గౌడ్, ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగామణి గంగారాం గారు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ గారు మరియు అనేక మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# పశువుల కొట్టంలోకి దూసుకెళ్లిన కారు

– మూడు గేదెలు మృతి – ఇద్దరి పరిస్థితి విషమం

– పెళ్లి వేడుకల ప్రయాణంలో విషాదం





**రామారెడ్డి మే 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల పరిధిలో కారు అదుపు తప్పి పశువుల కొట్టంలోకి దూసుకెళ్లిన ఘటన సోమవారం చోటుచేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే పెళ్లి వేడుకలు ముగించుకుని కారులో (ఎర్టిగా) టా 17 9294 గల కారు బయలుదేరుతున్న ప్రయాణికులు రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి గ్రామం లో తెల్లవారు జామున సుమారు 3 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం గాంధారికి చెందిన అమ్మాయికి మాచారెడ్డి మండలం సోమార్ పేట గ్రామానికి చెందిన అబ్బాయితో సోమార్ పేటలో ఆదివారం వివాహం జరిగింది.వివాహ తంతు పూర్తి చేసుకున్న కుటుంబ సభ్యులు ఎనిమిది మంది ఓ కారులో రామారెడ్డి, ఉప్పల్‌వాయి మీదుగా ఆదివారం అర్ధరాత్రి తర్వాత గాంధారికి బయలుదేరారు. ఉప్పల్‌వాయి గ్రామం వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి కొట్టంలోకి దూసుకెళ్లింది.వేగంగా ఉన్న కారు కొట్టంలో ఉన్న బర్లను బలంగా ఢీకొనడంతో బోల్తాపడింది. ప్రమాదంలో మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరొక గేదెకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై పి.రాజశేఖర్ తెలిపారు.

# ప్రజావాణికి 97 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 04. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 97 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



## భార్య కాపురానికి

# రాక మనస్తాపం.. యువకుడి మృతి

– కుటుంబ కలహాలే కారణమా

– కోటాలపల్లి గ్రామంలో కలకలం..

దర్యాప్తు చేపట్టిన దేవునిపల్లి పోలీసులు




**కామారెడ్డి రూరల్, మే 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. భార్య కాపురానికి రాకపోవడం, దంపతుల మధ్య నెలకొన్న కుటుంబ విభేదాలు ఓ యువకుడి ప్రాణాలను బలిగొన్నాయి. గ్రామానికి చెందిన కల్లూరి మహేష్ అనే యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరి మహేష్‌కు వయస్సు 30 నాలుగు సంవత్సరాల క్రితం భిర్కూర్ చెందిన యువతితో వివాహం జరిగింది. అయితే వివాహం జరిగిన నాటి నుంచే దంపతుల మధ్య అనేక విషయాలపై తరచూ విభేదాలు చోటుచేసుకుంటుండేవని సమాచారం. ఈ వివాదాలు రోజురోజుకు పెరుగుతుండటంతో ఇద్దరి మధ్య దూరం ఏర్పడింది. ఇటీవల భార్య కాపురానికి రాకపోవడంతో మహేష్ తీవ్ర మానసిక ఆవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో గత శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కొంతసేపటి తరువాత కుటుంబ సభ్యులు గమనించి అపస్మారక స్థితిలో ఉన్న మహేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డి మెడికేర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగినా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచాడు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు ఎస్ ఐ భువనేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాలు, దంపతుల మధ్య ఉన్న వివాదాలు, ఇతర కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపడుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మహేష్ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామస్థులు, బంధుమిత్రులు కుటుంబాన్ని పరామర్శిస్తూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కోటాలపల్లి గ్రామంలో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### జాతీయ నేతను కలిసిన

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ గౌడ్

– బీజేపీ బలోపేతానికి జాతీయ స్థాయి చర్చలు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 04 :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్, హైదరాబాద్‌లోని బీజేపీ సెంట్రల్ ఆఫీస్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం మరియు వారికి చేరువయ్యే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు మరింత బలంగా తీసుకెళ్లడం, కేడర్‌ను చైతన్యపరిచే దిశగా కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో పార్టీ నాయకులు మరింత చురుకుగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ నాయకులు ముందుండాలని, సేవాభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## శాస్త్రీయ పద్ధతులు పాటిస్తేనే రైతుకు లాభాల పంట

– భూసార పరీక్షలతో రైతు భవిష్యత్తుకు భరోసా







**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 04:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు కార్యక్రమం మొదటి రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. వెల్దుర్తి మండలం బండపోసంపల్లి, మంగల్పర్తి, హస్తాలపురం, కుక్కునూరు మరియు వెల్దుర్తి రైతు వేదికల్లో రైతులకు నేలల ఆరోగ్యం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఝాన్సీ రైతులకు భూసార పరీక్షలు ఎలా చేయించుకోవాలి, వాటి ఫలితాల ఆధారంగా సరైన ఎరువుల వినియోగం ఎలా ఉండాలి అనే విషయాలను స్పష్టంగా వివరించారు. సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పద్ధతులపై దిశానిర్దేశం చేస్తూ జీవన ఎరువులతో విత్తన శుద్ధి ప్రక్రియను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులు పంపిణీ,రైతుల అనుభవాల పంచుకోవడం ద్వారా పరస్పర అవగాహన పెంపు,ప్రభుత్వం సూచించిన 8 రకాల సన్న వరి రకాలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం సర్పంచ్ చైతన్య హనుమంత రెడ్డి, చర్లపల్లి సర్పంచ్ దుర్గ్యా, ఎల్కపల్లి సర్పంచ్ పావని శివలింగం, మంగల్పర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణ, రామయపల్లి సర్పంచ్ పావని మహేందర్ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు మజీద్ అలీ, ఉత్తమ్ కుమార్, సాయికుమార్, చంద్రవేణి, సింధ, మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్, ఎఫ్‌బీఓ డైరెక్టర్లు, సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రసాయన రహిత పంటలే లక్ష్యం

– సేంద్రియ సాగుకు ప్రాధాన్యం
– సేంద్రియ సాగుపై రైతులకు సమగ్ర అవగాహన



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 04:** వెల్దుర్తి మండలం మంగలపర్తి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట పంటల ద్వారా యూరియా సక్రమ వినియోగం, పంటల వైవిధ్యీకరణ ప్రాముఖ్యత, పురుగుమందుల హానికర ప్రభావాలపై వివరించారు. అలాగే వరి మరియు కూరగాయ పంటల్లో విత్తన శుద్ధి విధానాలు, వేప ఆధారిత స్ప్రేలు ఉపయోగాలు గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. డ్రిప్ సాగు ద్వారా నీటి సంరక్షణ, డ్రమ్ సీడర్ విధానం, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించారు. వరి సన్నరకాలపై మరియు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పి.జె.టి.ఏ.యూ అధ్యాపకులు ప్రొఫెసర్ శ్రీధర్, రమేష్ నాయక్, ఏఈఓ చంద్రవేణి, గ్రామ సర్పంచ్ సంధ్యా రామకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాసాయిపేట్‌లో రైతు వారోత్సవాల ఘన ప్రారంభం





**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 04:** ప్రజా పాలన--ప్రగతి నివేదికలో భాగంగా రైతు వారోత్సవాలను సోమవారం మాసాయిపేట రైతు వేదికలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయంపై కీలక సూచనలు అందించారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలని సూచించారు. పప్పు దినుసుల పంటలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. వర్షాకాలంలో వరి సన్న రకాలు సాగు చేసి బోనస్ పొందాలని రైతులకు మార్గనిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో నిగరాణి సమితులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆంగ్ల రాజిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి కవిత, ఏఈవో రజిత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కౌండిన్య యూత్ నూతన

## అధ్యక్షుడిగా అందే సతీష్ గౌడ్ ఎన్నిక



**మిరుదొడ్డి, మే 4, (ప్రజా జ్యోతి ):** మిరుదొడ్డి గ్రామానికి చెందిన కౌండిన్య యూత్ సభ్యులు నూతన అధ్యక్షుడిగా అందే సతీష్ గౌడ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు ఆయనను అభినందించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా నేరెండ్ల మహేష్ గౌడ్, కోశాధికారిగా చాట్లపల్లి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నేరెండ్ల ఆంజనేయులు గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చాట్లపల్లి సంతోష్ గౌడ్, అన్నెబోయిన రాము గౌడ్, కోల పృథ్వీరాజ్ గౌడ్, నేరెండ్ల శేఖర్ గౌడ్, చెప్యాల సంతోష్ గౌడ్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, లచ్చయ్య, స్వామి, వెంకట్, నవీన్, శేఖర్, సంతోష్, ప్రదీప్ తో పాటు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేళ.. 'శాంతి' పాటించాలి

– నిబంధనలు అతిక్రమిస్తే 'కఠిన' చర్యలు – గోవధ నిషేధ చట్టం అమలులో రాజీ లేదు
– శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ నరేందర్ గౌడ్




**నర్సాపూర్, మే 04 (ప్రజాజ్యోతి)** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను కులమతాలకు అతీతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రైతువేదికలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నర్సాపూర్ ప్రజల మధ్య ఉన్న సామరస్యం అభినందనీయమని, పండుగ వేళ కూడా అదే సుస్వభావాన్ని చాటాలని కోరారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు**

పండుగ వేళ ఎవరూ చట్టాన్ని అతిక్రమించకూడదని డీఎస్పీ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలే తప్ప, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. పండుగ దృష్ట్యా పట్టణ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచుతామని వెల్లడించారు.

**ఉల్లంఘిస్తే బైండోవర్ కేసులు**

గోవధ నిషేధ చట్టంపై తహసీల్దార్ శ్రీనివాస్, వెటర్నరీ ఏడీ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. నిషేధిత జంతువుల వధ చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ.. నర్సాపూర్‌లో అల్లకల్లోలాలకు తావులేకుండా పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు.

**నిరంతర నిఘా**

పండుగ పూట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంటుందని సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ సాయికుమార్, వివిధ వార్డు కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

# దొడ్డువడ్లు వద్దు..సన్న వడ్లే ముద్దు..

– లింగాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకోవాలి
– గ్రామస్తులంతా సన్న రకం వడ్లు పండించడమే లక్ష్యం
– 15 సంవత్సరల నుండి ఒకే రకమైన పంట వేస్తున్న గ్రామస్తులు
– లింగాపూర్ గ్రామస్తులు చూసి దుబ్బాక రైతులు మారాలి
– రైతులతో కలిసి లింగాపూర్ లో పరిశీలిన
– ప్రముఖ వ్యాపారవేత్త చింతరాజు గుప్తా









**దుబ్బాక ప్రతినిధి మే 04 (ప్రజా జ్యోతి)** దొడ్డు రకం వడ్లకు స్వస్తి పలికి సన్న రకం పట్లను పండించడమే లక్ష్యంగా లింగాపూర్ గ్రామస్తులు ఎన్నుకున్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని సోమవారం రోజున దుబ్బాక రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతరాజు గుప్తా దుబ్బాక నుండి రైతులను తీసుకెళ్లి గ్రామాన్ని సందర్శించి దూల్మిట్ట మండలం లింగాపూర్ రైతులు పండిస్తున్న సన్నపు వార్డులను రైతులందరికీ సూచించారు. అక్కడి రైతులు మాట్లాడుతూ. 2011 నుండి నేటి వరకు సన్నపు వడ్లనే పండిస్తున్నామన్నారు. ఎందుకంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి రావడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో పడ్లకు ధరలు రావడంతో వడ్లు ఎప్పటికప్పుడు కొనుగోలు జరుగుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గ్రామస్తులంతా ఎంఎల్ఆర్, కెఎన్ఎమ్, ఆర్ ఎన్ ఆర్ రకం సన్నపరినే పండిస్తున్నామని అన్నారు. ఈ విత్తనాలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటాయని తెగులు సమస్య ఉండాదని రైతులు తెలిపారు. దొడ్డ రకం కన్నా సన్న రకానికి దిగుబడి వస్తుందని ఒక ఎకరానికి 25 నుండి 30 గంటల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. గతంలో దొడ్డు రకం పండించిన ఈ రైతులు మార్కెట్ డిమాండ్ అనుకూలంగా అందరు కలిసి సన్న రకానికి మారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా సన్న రకపు వడ్లను అమ్ముకుంటున్నామన్నారు. అనంతరం దుబ్బాక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింత రాజగుప్త మాట్లాడుతూ ... రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతు తలుచుకుంటే దేశాన్ని కూడా శాసించవచ్చని వారు తెలిపారు. రైతులు ఒకే రకం పంటపై ఆధారపడి ఉ ఒడకుండా కొంచెం వరి పంట మరియు ఫామ్ అయింది కూరగాయలు సాగు చేసుకుంటూ ఉండాలన్నారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గం రైతులు ఎంత లింగాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని సన్న రకపు వడ్లను పండించాలని సూచించారు. ఒకవైపు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నపు బియ్యం పంపిణీ చేస్తుందని కానీ, రైతులందరూ దొడ్డు బియ్యం పండించడం వల్ల చాలా ఇబ్బంది ఎదురవుతుందన్నారు. దుబ్బాక రైతులు ఎవరైనా సన్నపు వాటిని పండిస్తే ఒక బ్యాగుకు 200 రూపాయల సబ్సిడీని తమ రైస్ మిల్లర్ నుంచి బోనస్ గా ఇస్తామన్నారు. మొదటి విడతగా 2500 మంది రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేరుగా రైతులకు సబ్సిడీ విత్తనాలు అందేలా ప్రణయ్ ప్రణాళిక చేపడతామన్నారు. సన్న రకపు వడ్లను కొనుగోలు చేసే రైతులు ఒక బ్యాగుకు 200 రూపాయల సబ్సిడీ ఇవ్వడం కోసం వారి ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఇప్పటినుండి లింగాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని దుబ్బాక ప్రాంతమంతా సన్నరకపు వడ్లను పండించి జిల్లాలోని దుబ్బాక ను ఆదర్శంగా తీసుకురావాలని వారు సూచించారు. పంట మార్పుతోనే రైతు బతుకు బాగుపడుతుందని, మార్కెట్ డిమాండ్ తెలుసుకొని రైతులు సాగు చేస్తే నష్టాల భారం నుంచి బయటపడవచ్చు అని లింగాపూర్ గ్రామస్తులు 15 సంవత్సరాల నుండి సన్న రకపు వడ్లను పండించి అందరికీ ఆదర్శంగా నిలవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా త్వరలోనే దుబ్బాక మండలం నుండి రెండు బస్సుల్లో రైతులను తీసుకెళ్లి లింగాపూర్ గ్రామంలోని రైతులు పండిస్తున్న సన్నరకపు వడ్లను ఎలా పండిస్తున్నారో రైతులకు సూచిస్తామన్నరు. ఈ కార్యక్రమంలో రైతులు కోరిండ్ల లింగన్న , శ్రీరాములు, భాస్కర్, నాగడి శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి, వెంకటేష్, విష్ణు పి .రవి, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, రామయ్య, నారాయణ, పరమేష్ నరసింహారెడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్

– ప్రభుత్వ ఆదేశాల మేరకే పంపింది – సర్పంచ్ కొమరి నరేష్




**దుబ్బాక ప్రతినిధి మే 04 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో అంగన్వాడీ లబ్ధిదారులకు శుక్రవారం టేక్ హోమ్ రేషన్ ను సర్పంచ్ కొమిరే నరేశ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ అందించినట్లు తెలిపారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాతావరణంలో నెలకొన్న మార్పులతో రోజు వారి పనులు చేసుకునే వారు ఎండ తీవ్రంగా ఉన్నందున ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా అందించామన్నారు. తీవ్రమైన ఎండలకు బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమనుకుంటేనే బయటకు రావాలని, క్రమం తప్పకుండా మంచినీటిని తీసుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోషక పదార్థాలు 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు అవసరమైన బాలా అమృతం, పాలను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక పదార్థాలు అందచేశారు. ఎండల వల్ల గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. పండ్లు పాలు జ్యూస్ తాగడం మంచిదని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బండ విజయ, గర్భిణీలు, బాలింత తల్లులు పాల్గొన్నారు.

### గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు

## సెట్‌బ్యాక్ నిబంధనలు అమలు చేయాలి

– మూడవ వార్డు మెంబర్ తుమ్మల నర్సింలు



**మిరుదొడ్డి, మే 4, (ప్రజా జ్యోతి):** గ్రామంలో నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారికి సెట్‌బ్యాక్ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేసి, వాటి ప్రకారం మాత్రమే బిల్డింగ్ పర్మిషన్‌లు ఇవ్వాలని మూడవ వార్డ్ సభ్యుడు తుమ్మల నర్సింలు కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఫహీమ్‌తో పాటు సర్పంచ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గల్లీలు చాలా ఇరుకుగా ఉ ఒడటంతో చెత్త బండ్లు, అంబులెన్సులు వంటి అత్యవసర వాహనాలు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ సమస్యలు మరింత పెరగకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ బిల్డింగ్ పర్మిషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి కొత్త ఇల్లు నిర్మాణానికి ముందు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, తగిన సెట్‌బ్యాక్ ఉండేలా చూసి మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపై నిర్మించబడే ఇళ్లకు సెట్‌బ్యాక్ తప్పనిసరి చేసి పర్మిషన్‌లు జారీ చేయాలని గ్రామపంచాయతీ అధికారులను ఆయన కోరారు.

### తైబజార్ వేలంపాటను

## దక్కించుకున్న గొల్ల రాములు





**మిరుదొడ్డి, మే 4, (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి మండల కేంద్రంలో వారాంతపు సంత (తైబజార్) నిర్వహణ హక్కుల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వేలంపాట ఉత్కంఠభరితంగా సాగింది. సర్పంచ్ మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఫహీమ్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన పలువురు వ్యాపారులు, ఆసక్తి గల వ్యక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం పదిమంది పాల్గొన్న వేలంపాటలో పోటీ తీవ్రంగా నెలకొంది. చివరికి గ్రామానికి చెందిన గొల్ల రాములు అత్యధికంగా రూ.95 వేలను కోట్ చేసి తైబజార్ నిర్వహణ హక్కులను దక్కించుకున్నారు. ప్రారంభం నుండి చివరి వరకు వేలంపాట క్రమంగా పెరుగుతూ రావడం వల్ల అక్కడ ఉన్నవారిలో ఆసక్తి నెలకొంది. వేలంపాట ముగిసిన అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం రాములను శాలువా కప్పి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆదాయం పెరగడంలో ఇలాంటి వేలంపాటలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తైబజార్ నిర్వహణను సక్రమంగా నిర్వహించి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని రాములను సూచించారు. గొల్ల రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన గ్రామ పెద్దలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తైబజార్‌ను క్రమబద్ధంగా నిర్వహిస్తూ వ్యాపారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీగపూర్‌లో నూతన గ్రామపంచాయతీ, డ్రాకా భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఘన స్వాగతం పలికిన సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి







**కొత్తూర్ మే 04 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండల పరిధిలోని తీగపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, డ్రాకా భావన ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొంటూ,గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ అండాలు రాజు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 04 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలను స్టేషన్ సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,స్టేషన్ ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి నాయకుల సంబరాలు



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ, ఈ విజయం ప్రజలు అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మరియు నరేంద్ర మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. అలాగే తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంచుకుంటూ భాజా భజంత్రీలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బిజెపి సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఐ నాగరాజు గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా, చంపాపేట్ డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల రవీందర్ గౌడ్, జక్క సందీప్ గోపాల్ ముదిరాజ్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా అన్నారు.

## నవ కంటోన్మెంట్ నిర్మాణానికి క్షేత్రస్థాయి పర్యటన

– వార్డు 3లో ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి) :** నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం వార్డు 3లో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. బాలంరాయి, దండు మారెమ్మ దేవాలయ ప్రాంతం, అంబేద్కర్ సొసైటీ తదితర బస్తీలలో ఆయన సంబంధిత అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, తాగునీటి కొరత, అంతర్గత రహదారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందిస్తూ, సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి, అవసరమైన చోట నిధులు కేటాయించి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, నవ కంటోన్మెంట్ నిర్మాణ లక్ష్యంతో ప్రతి బస్తీని ప్రత్యక్షంగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ 100 కోట్లతో కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి







- 10వేల ఎకరాలకు సాగునీరందిస్తాం.
- ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు
- రైతు సంక్షేమ ప్రభుత్వంలో ప్రాజెక్టుల అభివృద్ధి

**తాండూరు మే 4 ప్రజాజ్యోతి :** రైతుల సంక్షేమ ప్రభుత్వంలో ఎన్నో తరాలుగా అభివృద్ధికి నోచుకోని కోటపల్లి ప్రాజెక్టు ను రూ 100 కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావ్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూరు పట్టణ శివారులోని ఎస్వీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు అధిక దిగుబడులు రావడం కోసం అధిక ప్రాథమిక ఇస్తుంది అధిక ప్రాధాన్యత నిస్తుందని చెప్పారు. వ్యవసాయం కోసం మరింతగా తెలుసుకోవడం ఎంతో అవసరమని వ్యవసాయ శాఖ ద్వారా సేంద్రీయ ఉత్పత్తుల (టీజీ ఆర్గానిక్) యాప్‌ను మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బీఎంఆర్ తో కలిసి ఆవిష్కరించారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ ప్రాంత రైతుల పట్ల, ప్రజల పట్ల ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు. అదేవిదంగా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడ మీ ఎమ్మెల్యే ఏది చెప్పినా కాదనడని సమావేశంలో గుర్తు చేశారు. ఈ జిల్లాలో ఫాం ఆయిల్ తోటలు ఎక్కువగా సాగు చేసి రైతులు అధిక దిగుబడులు లాభాలు పొందాలని సూచించారు. తోటలో అధికంగా ఉంటేనే ఈ జిల్లాలో ఫాం ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. మనందరం భూములను,పర్యావరణాన్ని, మన ఆరోగ్యాలను కాపాడుకోవాకంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.

ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను సైతం త్వరితగతిన నిర్మించి రైతుల పొలాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ఆర్థిక ఇబ్బంది ఉన్నా రైతులకు ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని చెప్పారు. ప్రస్తుతం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. చెప్పిన విధంగానే వరికి రూ 500 బోనస్ ఇచ్చి రైతుల పంటలను కొంటున్నామని చెప్పారు. రైతుల బాగు కోసం శక్తికి మించి ఏ పంట ఉన్న కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తున్న మన్నారు. కేంద్ర ప్రభుత్వం పంట కొనుగోలు చేయక పొగ రైతులకు యూరియా కూడ సరఫరా చేయని దీనస్థితిలో ఉందన్నారు. రైతుల కోసం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూడ రెండు పార్టీలు (బిఆర్ఎస్, బీజేపీ) మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు వారోత్సవాలు మా నియోజకవర్గం తాండూరులో ఏర్పాటు చేయడం, టీజీ ఆర్గానిక్ యాప్ ను ప్రారంభించడం సంతోషకరమైన విషయం అన్నారు. రైతులంతా కూడ వ్యవసాయ అధికారులు, సైంటిస్టులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ప్రతి ఏటా కూడ రైతులు పంట మార్పిడి తప్పకుండా చేయడంతో పాటు వాణిజ్య పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు కూడా సాగు చేయలన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఫాం ఆయిల్ తోటలు సాగు చేయాలన్నారు. తాండూరు మార్కెట్ యార్డుకు మంచి పేరుందని యార్డు నిర్మాణానికి మంత్రి ఒకే అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అది టెండర్ ప్రక్రియలో ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సహకారంతో తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు వ్యవసాయాన్ని మర్చిపోయి రైతులను మోసం చేసిందన్నారు. గత పాలకులు ఇక్కడి ప్రజలు ఓట్లేస్తే గెలిచి, హైదరాబాద్ లో వ్యాపారం చేసుకున్నారని విమర్శించారు. అనంతరం జుంటుపల్లి దగ్గరలో గల డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్ ఫాం ఆయిల్ తోటను మంత్రి ,ఎమ్మెల్యేలు,అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేందర్ మోహన్, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ లు పట్లోళ్ళ నర్సింలు, అంజయ్య, మాధవ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 13వ వార్డులో వేగంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ





**పరిగి, మే 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని 13వ వార్డులో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతోంది. వార్డులోని ఖాన్ కాలనీలో అలాగే తదితర ప్రాంతాల్లో ఓటర్ల నమోదు, మ్యాపింగ్ చేపడుతున్నట్లు వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తహేర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీవాసులు బూత్ లెవల్ అధికారులకు అవసరమైన సమాచారం అందించి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల ఇళ్లను బూత్ లెవల్ అధికారులు సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ఓటర్లు తమ ఓటర్ కార్డులను ఓటర్ల జాబితాతో సరిపోల్చుకొని వివరాలు సరిచూసుకోవాలని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము 3 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, ఒకవేళ బూత్ లెవల్ అధికారులు ఇంటికి రాని పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల ఓటరు వివరాలతో వారిని సంప్రదించాలని సూచించారు. నవీకరించబడుతున్న ఓటర్ల జాబితా సిద్ధీకరణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బీఎల్ఓలు నుస్రత్, లావణ్య, లక్ష్మీ తదితరులు పాల్గొని నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.

## అంగరంగ వైభవంగా బీరప్ప స్వామి

# కామరాతి కళ్యాణ మహోత్సవం







– హాజరైన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ చైర్మన్

**కొత్తూర్ మే 04 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం వేములనర్వ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గద్వాల మాజీ జెడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య,మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పి చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కామ్య మల్లేష్,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్,గ్రామ సర్పంచ్ సువర్ణ నరసింహ, సత్యనారాయణ రమేష్ మల్లేష్ యాదవ్, రమేష్, కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాధన్ పెరుమాళ్ విజయం పట్ల హర్షం - ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విశ్వనాధన్ పెరుమాళ్ విజయం సాధించిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఏఐసీసీ తెలంగాణ సెక్రటరీగా ఉన్న విశ్వనాధన్ పెరుమాళ్ తరపున మధురై జిల్లా మేలూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం విశ్వనాధన్ పెరుమాళ్ నాయకత్వానికి ప్రజల మద్దతు ఉన్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే విశ్వనాధన్ పెరుమాళ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకంతో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రచారానికి పంపడం, అక్కడ పార్టీ విజయం సాధించడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.

## ఇరిగేషన్ పనులపై అధికారులతో ఎమ్మెల్యే టీఆర్ఆర్ సమీక్ష





**పరిగి, మే 04 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలో సాగుతున్న ఇరిగేషన్ పనుల పురోగతిపై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువుల అభివృద్ధి, కాలువల మరమ్మతులు, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇరిగేషన్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రవికుమార్, ఈఈ రేణుక, డీఈఈలు పార్థసారధి, కృష్ణారెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

– సైదాపూర్ గ్రామ సర్పంచ్ ఉద్దాల లలిత జైపాల్



**మోమిన్ పెట్ మే 4 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పెట్ మండల పరిధిలో సయ్యద్ అలీపూర్ గ్రామానికి చెందిన యుద్దాల నాగయ్య అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దాల లలిత జైపాల్ గారు వృత్తిని కుటుంబానికి నగదు 5000 రూపాయలు ఆర్థిక సాయం గ్రామస్తులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మోహన్ అడివయ్య ఆనందం ఏ కుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పరిగి సర్కిల్‌కు నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన కొండల్ రెడ్డి




**పరిగి, మే 04 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి సర్కిల్‌కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె.కొండల్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం సర్కిల్‌లో ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆయనను పరిగి సర్కిల్‌కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు పరిగి సర్కిల్‌లో విధులు నిర్వహించిన ఎస్.శ్రీనివాస్ రెడ్డిని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు అనుబంధంగా మల్టీ జోన్-II కార్యాలయానికి జత చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ పరిగి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సహకారంతో పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన కొండల్ రెడ్డికి ఎస్సైలు, పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

: ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 4 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని సోమవారం పలువురు ప్రజలు ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ వారు తెలిపిన ప్రతి సమస్యను సావధానంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల ఇబ్బందులను దగ్గరగా తెలుసుకోవడం, వాటికి త్వరగా పరిష్కారం చూపడం నా బాధ్యత. అందుకే ప్రతిరోజూ ప్రజలను నేరుగా కలుసుకుంటున్నాను అని అన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరిస్తున్నాం

## కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, మే 4( ప్రజాజ్యోతి ):
ప్రజావాణికి వచ్చే ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి సమావేశ



మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు.
ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 20 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 9, టౌన్ ప్లానింగ్‌కు 6, రెవెన్యూ విభాగానికి 2, సానిటేషన్‌కు 1, ఇందిరమ్మకు సంబంధించిన 2 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా సెక్షన్ వారీగా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# ప్రజావాణి' దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి )
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల



నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో మొత్తం దరఖాస్తులు 188 వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి):
గంభీరవుపేట మండలంలో మంగళవారం రోజున ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను ఎస్పీ మహేష్ బిగితే సోమవారం రోజున స్వయంగా





అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీవెంటడిఎస్పీనాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీర్ పూర్, మే 4, ప్రజా జ్యోతి:
జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని, పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.



సోమవారం బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.

**పేదల గృహప్రవేశంలో ఎమ్మెల్యే ఆత్మీయత:**

గ్రామానికి చెందిన తిరుమల గంగవ్వ-వెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి సామాన్య కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేసిన ఆయన, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ప్రారంభించడమే కాకుండా, ఆడపడుచుకు తోడబుట్టిన వాడిలా ఆ కుటుంబానికి చీరను కానుకగా అందించి తన ఆత్మీయతను చాటుకున్నారు.

**మృతుని కుటుంబానికి కొండంత అండ:**

అనంతరం గ్రామానికి చెందిన గంగాధరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని



భరోసా ఇచ్చారు.

**క్షతగాత్రులకు పరామర్శ – రాజకీయాలకు అతీతంగా సేవ:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిత్రవేణి గూడెం సర్పంచ్ చిక్రం మారుతి, తాళ్ళ ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిలను వారి స్వగృహాల్లో ఎమ్మెల్యే కలిశారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ప్రజల కష్టం ఏదైనా, ఎక్కడైనా తాను ముందుంటానని మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు నారపాక రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు సత్తెమ్మ, హరీష్, సాగర్, రాజ్ కుమార్, తిరుపతి,ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, అలాగే గ్రామ నాయకులు సుషీన్, సురేందర్, సంతోష్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

## రైతులకు సాగు మెళకువలపై విస్తృత అవగాహన

బీర్ పూర్, మే 4, ప్రజా జ్యోతి:
రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా



పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బీర్ పూర్ మండలం బీర్‌పూర్ మరియు కండ్లపల్లి రైతు వేదికల్లో 'వ్యవసాయ వారం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.

**నేల ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి:**

మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి మాట్లాడుతూ.. రైతులు మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల సాగుతో భూసారాన్ని పెంచుకోవాలని, సమగ్ర పోషక యాజమాన్యంతో ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. సేంద్రియ ఎరువులు మరియు సూక్ష్మ పోషకాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.

**సన్న రకాల సాగుతో అధిక లాభం:**

ప్రభుత్వం సన్న రకం వరి వంగడాల సాగును ప్రోత్సహిస్తోందని, అందుకు అనుగుణంగా రైతులు బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కె ఎన్ ఎం 1638, జేజీఎన్ 1798, జై శ్రీరామ్, హెచ్.ఎం.టి సోనా వంటి రకాలను సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ పెంచుకోవాలని, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

**పర్యావరణ హిత వ్యవసాయం:**

పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందని, వాయు కాలుష్యం పెరుగుతుందని హెచ్చరించారు. జీవవైవిధ్యానికి నష్టం కలిగించకుండా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 'యూరియా బుకింగ్ యాప్' పనితీరుపై రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ సర్పంచ్ హరీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యోరు వినోద్, వి.శిరీష, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## పాల్గొన్న సర్పంచులు, ఉపసర్పంచ్ లు

గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట మండలం, నర్మాల రైతు వేదిక పరిధిలో సోమవారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమం" మరియు " రైతు వారోత్సవం" విజయవంతంగా నిర్వహించబడింది.ఈ



కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు డా. ఆర్. సుధా రాణి (టీచింగ్ అసోసియేట్) రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా డా. ఆర్. సుధా రాణి ఆధునిక వ్యవసాయ పద్ధతులైన హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి సాంకేతిక పద్ధతులపై రైతులకు వివరించారు.
తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలను సవివరంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ వరి పంటలో అందుబాటులో ఉన్న వివిధ వంగడాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, నిర్వహణ మరియు దీని ద్వారా రైతులకు లభించే దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై వివరించారు. రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) బి. సందీప్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు విధానం, సబ్సిడీల వివరాలు మరియు రైతులు పొందే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. అలాగే నేల పరీక్ష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏఎంసి చైర్మెన్ కె. విజయలక్ష్మి శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను రైతులుఅనుసరించాలని, .క్లస్టర్ పరిధి లో గల వివిధ గ్రామల సర్పంచులు , ఉప సర్పంచులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించేందుకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది రైతులు హాజరై చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు కార్యక్రమంపై సానుకూలంగా స్పందించి, ఇది వ్యవసాయ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జాన్ విశాల్ రాజు మరియు ఎం.డి. రిజ్వాన్ ఇబ్రహీం రైతుల్లో అవగాహన పెంచడంలో మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులనుప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# గంగాధర మండలంలో ఘనంగా రైతు వారోత్సవం

గంగాధర మే 04: (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం





గంగాధర మండలంలోని గంగాధర, కురిక్యల, గర్ష కుర్తి, బూరుగుపల్లి, వెంకటయ్యపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర రైతు వేదికలో వ్యవసాయాధికారి రాచకొండ శ్రీనివాస్ నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రమ్య , గోపీచంద్, వెంకట్, సౌమ్య, వంశీధర్ గౌడ్ లు, సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మే 5న ఉద్యాన రైతు దినోత్సవం



చొప్పదండి, మే 4 ( ప్రజాజ్యోతి ):
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు వారోత్సవాలలో భాగంగా తెలంగాణ ఉద్యాన శాఖ మే 5 న ఉద్యాన రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చొప్పదండి డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ తెలిపారు.
ఈ కార్యక్రమం ను వినూత్నంగా రైతులకు ఉపయోగ పడే విధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రామడుగు, చొప్పదండి, గంగాధర మండలాల నుండి ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి హాజరు అయ్యే ఉద్యాన రైతులకు ఉచితంగా 20 గుంటల వరకు సీడ్ కిట్ ఇస్తామని తెలిపారు.ఉద్యాన శాఖ పథకాలు, పంట మార్పిడి , ఆయిల్ పామ్ సాగు అవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# రైతు వేదికల్లో రైతు వారోత్సవ సమావేశాలు

చొప్పదండి, మే 4 (ప్రజాజ్యోతి):
చొప్పదండి ,రుక్మాపూర్, వెదురు గట్ట, గుమ్లాపూర్, ఆర్నకొండ రైతు వేదికలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ రైతు వారోత్సవం సమావేశాలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న,



సంపత్ రాజశేఖర్, సాయి ప్రసన్న , కవిత రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా మట్టి నమూనాల సేకరణ ,మట్టి పరీక్ష ఫలితాల పై అవగాహన కల్పించారు.సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ , సమగ్ర ఎరువుల యాజమాన్యం, రైతు నమోదు చేసుకోవాలని సూచించారు.పంట మార్పిడి లో పప్పు దినుసులు, నూనె గింజ పంటల,ఆయిల్ పామ్ సాగు , ప్రకృతి వ్యవసాయం, యాసంగి దుక్కులు , నానో యూరియా ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కొలిమి కుంట గ్రామ సర్పంచులు చొక్కాల తిరుపతి, వెదురుగట్టు సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత, గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్,అర్నకొండ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి, ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ గన్నేరం వసంతనర్సయ్య

ఇల్లంతకుంట మే 4(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



సోమవారం రోజు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికీ మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆమె అన్నారు విద్యార్థుల విజయానికి ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొట్టె రజిత , హై స్కూల్ హెచ్ ఎమ్ బోయిని తిరుపతి , వార్డ్ మెంబర్ బండారి రాని రవి లింగంపల్లి అనిల్ కుమార్ ఉపాధ్యాయులు కొమ్ము రమేష్ రోండ్ల జగన్మోహన్ రెడ్డి మంద పద్మలత , కొండ రమేష్ జోగులా పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు వాడాలి

## – నేలతల్లి ఆరోగ్యం కాపాడాలి: ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మే04(ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసో సియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్, శాస్త్రవేత్తలు డా. పి. నీలిమ మరియు డా. ఎ. శ్రీజన్ సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి గ్రామంలో ఈరోజు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు.కార్యక్రమానికి ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ నుండి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యార్థుల వ్యవహారాల డీన్ డా. చల్లా వేణుగోపాల్ రెడ్డి పాల్గొని రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని,ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగు సూచనలు అందించారు. డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతోపాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. డా. పి. నీలిమ ఆయిల్ పామ్ పంట సాగు మరియు అంతర పంటలు చీడపీడల గురించి వివరించి రైతుల సందేహాలకు తగిన పరిష్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపాల్టీ చైర్మెన్ శ్రీమతి రెహానా, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి వై. శ్రీనివాస రావు, బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ చెన్నకేశవులు, వ్యవసాయ విస్తరణాధికారి వాసంతి తదితరులు పాల్గొన్నారు. అలాగే 150 మంది రైతు సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులు పండించిన పంటని కొనలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## – చింతకాని మండలం పాతర్లపాడుగ్రామంలో ఆదివారం ఘోర అగ్ని ప్రమాదం

## – 80 ఎకరాలు పంట కాలిపోయింది, పదుల సంఖ్యలో గొర్రెలు సజీవ దహనమయ్యాయి





**చింతకాని మే4 ప్రజాజ్యోతి ప్రతినిధి** :రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి మధిర నియోజకవర్గంలో 80 ఎకరాలు పంట, పదుల సంఖ్యలో గొర్రెలు అగ్ని ప్రమాదంలో కాలిపోయి,నష్టం జరిగిన పట్టించుకునే నాథుడే లేడు ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే పరిపాలనలో నిన్న ప్రమాదం జరిగితే ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేడు మరి ఇంత దారుణమా రైతులు పండించిన మొక్కజొన్న పంట కాటాలు వేసిన బస్తాలతో సహా 80ఎకరాలు, సుమారు 100 గొర్రెలు కాలిపోయాయి.అబద్ధాలుచెప్పి అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదం జరిగితే కనీసం స్పందన లేదు పంట నష్టాన్ని,చనిపోయిన గొర్రెలను పరిశీలించి ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే ఆదుకోవాలని కోరిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అగ్ని ప్రమాదం ద్వారా 80 ఎకరాలు మొక్కజొన్న పంట నష్టం పదుల సంఖ్యలో గొర్రెలు కాలిపోవడం జరిగింది రైతులను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారు, చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వామపక్ష సిపిఎం పార్టీ నాయకులతో కలిసి నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది, అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు, ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్న కనీసం స్పందించని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది, తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు,సిపిఎమ్ రాష్ట్ర కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్, గడ్డం శ్రీనివాస్,సామినేని అప్పారావు,వంకాయలపాటి లచ్చయ్య, మన్ని కృష్ణప్రసాద్, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకట్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న గింజ కొనుగోలు చేస్తాం

## – అగ్గికి ఆహుతైన మొక్క ధాన్యాన్ని నష్టం అంచనా వేయిస్తాం – లోడింగ్ కావలసిన లారీలు అందుబాటులో ఉంచుతాం

## – నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం – రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, నూతి, పువ్వాళ్ళ





**చింతకాని మే4 ప్రజాజ్యోతి ప్రతినిధి** :రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు. మండల పరిధిలో ఆదివారం రాత్రి సుడిగాలితో ఏర్పడిన గాలి దుమారాల వల్ల మంటలు చెలరేగి అగ్గికి ఆహుతైన మొక్కజొన్న ధాన్యాన్ని, మంటల్లో కాలిపోయిన 30 గొర్రెలను వారు పరిశీలించి వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు అధికారులచే పంట నష్టాన్ని ఆస్తి నష్టాన్ని చనిపోయిన గొర్రెలకు అంచనా వేయించి పరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ గొడవలు ఖాళీగా ఉన్న అక్కడ ధాన్యాన్ని నిలవలు చేస్తామని ఆయా ప్రాంతాల్లో ఉన్న గిడ్డంగుల అధికారులకు రాయల నాగేశ్వరరావు ఫోన్ చేసి ఖాళీగా ఉన్న చోటల్లా మొక్కజొన్న ధాన్యాన్ని ఎగుమతి చేసిన లారీలు దిగుమతి చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం పాతర్లపాడు గ్రామంలో మంటల్లో కాలిన మొక్కజొన్న ధాన్యం పంట నష్టం అంచనా వేయడానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి ఘటన స్థలానికి పిలిపించారు. కాలి బూడిదైనా మొక్కజొన్న బస్తాలను రైతులు వారిగా అంచనా వేసి రిపోర్ట్ చేయాలని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు ఆదేశించారు. అనంతరం కౌలు రైతులకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులకు సొసైటీ సీఈఓ లకు ఆన్లైన్ లో ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకుని పై అధికారులతో మాట్లాడి కవులు రైతుల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో మొక్కజొన్న ధాన్యాన్ని పండించిన రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒక రోజు తేడాతో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి ఎగుమతికి కావలసిన లారీలను కూడా అందుబాటులో ఉంచుతామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. వ్యాప్తంగా 30 వేల ఎకరాలలో పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని సుమారు 10లక్షల క్వింటాలను కొనుగోలు చేసి తీరుతామని ప్రతి గ్రామంలో సుమారు 3వేలఎకరాలలో 18 వేలకింటాలు నిల్వలు ఉన్నాయి. వాటన్నిటిని ఎగమతి చేసేందుకు కావలసిన లారీలను తక్షణమే రైతులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. రైతులు తొందరపడి పంట పొలాలలో ఉన్నటువంటి వ్యర్థాలను కాల్చేందుకు నిప్పు అంటించవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లిఇ భాస్కర్, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగర్జున,చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్. నాగులవంచ సొసైటీ మాజీ చైర్మన్ శేషగిరిరావు,ఏఈఓ కళ్యాణి, పాతర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరి రావు, తాళ్లూరి రమేష్,రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

## – జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ – 80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు

## – ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు – ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. సోమవారం ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడ దని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించు కోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని,నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగులవంచ ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో రాస్తారాకో



**చింతకాని మే4 ప్రజాజ్యోతి ప్రతినిధి:** నాగులవంచ లో మొక్కజొన్న రైతులు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడం తో భారీగా నిలిచిపోయిన వాహనాలు. సిపిఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు,మడుపల్లి గోపాలరావు,కొండ్రు జానకిరామయ్య,ఆలస్యం రవి, తోటకూరి వేంకటనరసయ్య,బిఆర్ ఎస్ నాయకులు మంకెన రమేష్, గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, కోపూరి నవీన్,నారపోగు నాగయ్య ల ఆధ్వర్యంలో రాస్తారోకో.వైరా సీఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో చింతకాని పోలీసులు భారీగా మోహరించిన రైతాంగం రాస్తారోకో విరమించలేదు. తాహసిల్దార్ బాబ్జీ ప్రసాద్ ను స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదలడానికి వీల్లేదని రైతులు నిలదీయడంతో ఫోన్ లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి రెండు రోజుల్లో లారీలు పంపి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో దిగుమతి చేసేలా చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇవ్వడం తో రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు. దీంతో పోలీసులు రాస్తారోకో ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రైతుల స్పందన కరువాయే

## – వెలవెలబోయిన రైతు వేదిక



**అశ్వాపురం, మే 4, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం సందర్భంగా సోమవారం రైతుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తక్కువ సంఖ్యల్లో రైతులు హాజరు కావడంతో మూగబోయిన రైతు వేదిక.. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే రైతులకి ప్రచారం చేసినప్పటికీ నిరుత్సాహం ఎదురైంది. రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది హాజరైనప్పటికీ రైతులు గైర్హాజరీ కారణంగా ఉద్దేశించిన లక్ష్యం నెరవేరలేదని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రైతులకు సంబంధించిన పథకాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఖాళీ కుర్చీల మధ్య సాగడం విచారకరంగా మారింది. రైతులు హాజరు కాకపోవటానికి , సరైన సమాచార లోపం, సమయ అసౌకర్యం వంటి అంశాలు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలకు రైతులు భాగస్వామ్యం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.

# ప్రతిభ చాటిన అమూల్యకు పాఠశాల ఉపాధ్యాయుల ఘన సన్మానం

## – ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలల విద్యార్థులు

## – ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అత్యుత్తమ ప్రతిభను చాటిన అమూల్య



**పినపాక,మే 4(ప్రజాజ్యోతి):** గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 544 మార్కులు సాధించిన పాల్వంచ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని అమూల్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పదవతరగతి ఫలితాల్లో టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (జి )సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు )లో పదవ తరగతి చదివిన గుమాసు అమూల్యని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మైథిలి మాట్లాడుతూ, అమూల్య కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె సాధించిన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో దోహద పడిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అమూల్య ఎప్పటికప్పుడు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగిందని, ఏకాగ్రత, నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సాధ్యమైందని, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మైథిలి,,ఉపాధ్యాయులు, శోభ మేడం , కవితమేడం , మేరీ మేడం, మంగమేడం ,ప్రీతి మేడం సిబ్బంది, పాల్గొని అమూల్యను అభినందించారు. ఆమెకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సన్మానించారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్







ధర్నా చౌక్‌పై అధికారుల చూపు ఎప్పుడు..?



**కొత్తగూడెం, మే 4 (ప్రజాజ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయం సమీపంలోని ధర్నాచౌక్ దుస్థితిపై ప్రజాజ్యోతి దినపత్రికలో వెలువడిన కథనం ప్రభావంతో అధికారులు స్పందించారు. సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్నా చౌక్ ప్రాంతాన్ని శుభ్రపరిచి, గ్రావెల్‌తో లెవల్ చేసే పనులు చేపట్టారు. ఇప్పటి వరకు పిచ్చి చెట్లు, చెత్త, రాళ్లతో నిండిపోయి ప్రమాదకరంగా మారిన ఈ ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రం చేశారు. నిరసనలకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు లేకపోవడంపై వచ్చిన విమర్శల నేపథ్యంలో అధికారులు త్వరితగతిన స్పందించడం విశేషం. ధర్నాచౌక్ అభివృద్ధి పనులకు నాంది పలుకుతూ భవిష్యత్తులో షెడ్, త్రాగునీటి సదుపాయం, కూర్చునే బల్లలు, విద్యుత్ భద్రత వంటి మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిరసనలు తెలిపేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో కూడిన నూతన ధర్నాచౌక్ నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. స్థానికులు, ప్రజాసంఘాలు ప్రజాజ్యోతి కథనాన్ని ప్రశంసిస్తూ ధర్నాచౌక్ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా ప్రతినిధి, మే 04 (ప్రజాజ్యోతి) : ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావా



ణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 151 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి పరిధిలో ఉండే సిబ్బంది స్వీయ గణన నమోదును చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండ రాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శనగ రైతుల కష్టాలపై సర్కార్‌దే బాధ్యత

- వారంలోగా కొనుగోళ్లు ప్రారంభించాలి
- లేకపోతే రాష్ట్రవ్యాప్త ధర్నా నిర్వహిస్తాం
- ప్రభుత్వానికి కేటీఆర్ అల్టిమేటం
- సదాశివపేటలో కేటీఆర్ పర్యటన

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనగ పంట చేతికొచ్చి నెల రోజులు గడుస్తున్నా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంపై కేటీఆర్ మండిపడ్డారు. ఇది దళారులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నమని ఆరోపించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని, రైతు భరోసా సక్రమంగా అందక రైతులు అల్లాడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో 11 సార్లు నిరాటంకంగా రైతుబంధు అందించామని, నేడు ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా మందగించాయని గుర్తు చేశారు.రాష్ట్రంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ అవినీతి జరిగిందని, అందుకే కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి శనగలు, ధాన్యం కొనుగోలు చేయకపోతే.. రాబోయే వారం రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అండగా పోరాటం చేస్తాం. అవసరమైతే తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతాం."ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే వరకు తమ పోరాటం ఆగదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## శ్వాస అందరి హక్కు... ఎప్పటికీ

### నేడు "వరల్డ్ ఆస్తమా డే" ప్రాధాన్యతపై అవగాహన అవసరం

మంచిర్యాల,4, మే (ప్రజాజ్యోతి): ప్రతి సంవత్సరం మే నెలలో మొదటి మంగళవారం జరుపుకునే "వరల్డ్ ఆస్తమా డే" శ్వాస అనేది జీవనానికి మూలమని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే ప్రాథమిక సత్యాన్ని గుర్తు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న ఆస్తమా కేవలం వైద్య సమస్య మాత్రమే కాకుండా పర్యావర ణం, జీవనశైలి, సామాజిక అవగాహనలతో ముడిపడిన సమస్యగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచంలో సుమారు 26 కోట్లకు పైగా మంది ఆస్తమాతో బాధపడు తుండగా, ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చికిత్స అందుబాటు లో లేకపోవడం, అవగాహన లోపం, కాలుష్యం పెరుగుదల కారణంగా సమస్య మరింత తీవ్రమవుతోంది.భారత దేశంలో పరిస్థితి మరింత ఆందోళనక రంగా ఉంది. దేశంలో సుమారు 3.2 నుండి 3.4 కోట్ల మంది ఆస్తమాతో బాధపడుతుండగా, ప్రపంచ ఆస్తమా కేసుల్లో భారత్‌కు సుమారు 13 శాతం వాటా ఉంది.



గ్రామీణ ప్రాంతాల్లో వంట పొగ, పట్టణాల్లో గాలి కాలుష్యం, ధూమపానం వంటి కారణాలు వ్యాధిని పెంచుతున్నాయి. చికిత్స ఉన్నప్పటికీ అవగాహన లోపం వల్ల మరణాల రేటు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది.వాహనాల కాలుష్యం, పరిశ్రమల పొగ, ధూళి, వంట పొగ, కట్టెలపుప్పొడి, డస్ట్ మైట్స్, జంతువుల వెంట్రుకలు వంటి అలెర్జీ కారకాలు ఆస్తమా ముప్పును పెంచుతున్నాయి. అలాగే ఊబకాయం, వ్యాయామం లేకపోవడం, ధూమపానం, వైరల్ ఇన్ఫెక్షన్లు వంటి అంశాలు సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తు న్నాయి. ప్రత్యేకంగా బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. గనుల్లో ఉండే విష వాయువులు, బ్లాస్టింగ్ సమయంలో వెలువడే పొగ, తగిన నిద్రలేమి వంటి కారణాలతో వారిలో ఆస్తమా ప్రభావం అధికంగా కనిపిస్తోంది.ఆస్తమా పూర్తిగా నయం కాకపోయినా, సరైన జాగ్రత్తలతో నియంత్రణలో ఉంచవచ్చు. ధూళి, పొగ, అలెర్జీ కారకాలకు దూరంగా ఉండడం, ఇన్హేలర్లు మరియు మందులను క్రమంగా వాడడం, వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అవసరం. వ్యక్తిగతంగా, సామాజికంగా ధూమపానం నివారించడం కూడా కీలకం. లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

పిల్లల్లో ఆస్తమా కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, తల్లిదండ్రులు దగ్గు, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్ష చేయించాల్సిన అవసరం ఉంది."శ్వాసను కాపాడటం అంటే జీవనాన్ని కాపాడటం—ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యం" అని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

## భూముల మార్కెట్ విలువ పెంపు

మొదటిపేజీ తరువాయి..

విద్యుత్ అంశంపై జరిగిన అక్రమాలపై చర్చించామని మంత్రి పొంగులేటి తెలిపారు. యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లుగా తేలిందని మంత్రి పొంగులేటి తెలిపారు. విద్యుత్ పవర్ ప్లాంట్లలో అక్రమాలపై సీబీఐకి అప్పగించి దర్యాప్తు చేయిస్తామన్నారు. భూముల మార్కెట్ విలువల పెంపు అంశానికి ఆమోదం తెలిపామని వివరించారు. ఈనెల 26లోపు రిజిస్ట్రేషన్ ఛార్జిల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. మదర్ డెయిరీని ఎన్‌డీడీబీకి అప్పగించే అంశానికి ఆమోదం తెలిపినట్లు వివరించారు.

విద్యుత్తు కొనుగోళ్లతో పాటు భద్రాద్రి, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్లలో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం నియమించిన జస్టిస్ లోకూర్ గారి నేతృత్వంలోని కమిషన్ అందజేసిన 114 పేజీల నివేదికపై రాష్ట్ర అడ్వకేట్



జనరల్ సూచనలు, అభిప్రాయాలపై మంత్రిమండలి చర్చించింది. ఇందులో అంతర్రాష్ట్ర అంశాలు ఇమిడి ఉండటం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో ముడిపడి ఉన్నందున దీనిపై సమగ్రమైన, నిష్పాక్షిక దర్యాప్తు కోసం ఈ వ్యవహారాన్ని సీబీఐ విచారణకు అప్పగించాలని మంత్రిమండలి తీర్మానించింది. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వివిధ జిల్లాల్లో పంటలు, పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లిన సమాచారంపై మంత్రివర్గం చర్చించింది. ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు బాధ్యత తీసుకుని వివరాలు తెప్పించుకుని, రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మార్కెట్ విలువల రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈనెల చివరి వారంలో సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా నిర్ణయించింది. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తితో ఉండటమే కాకుండా, ధరలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించింది. దాంతో పాటు మార్కెట్ ధరలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో శాస్త్రీయ పద్ధతిలో ధరలను సవరించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భూముల ధరలు పెరిగేలోపు హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం భావించింది. దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పుడున్న ధరల మేరకు ముందుగా 10 శాతం చెల్లించే వెసులుబాటు కల్పించి, మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించే విధంగా నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్ కాలేజీలు, టీ శాట్‌ను ఇకనుంచి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చి ఒకే గొడుగు నిర్వహించాలని నిర్ణయించింది. నల్గొండ – రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంఓయూకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో నల్గొండ – రంగారెడ్డి మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ కు సంబంధించిన పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీబీ నిర్వహిస్తుంది. తెలంగాణలో 9 ఉమ్మడి జిల్లాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ల సమీపంలో సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. పైలెట్ ప్రాజెక్టుగా 18 చోట్ల ఈ సోలార్ జనరేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది.క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పెండింగ్‌లో ఉన్న పన్నులను క్లియర్ చేసుకోవడానికి వీలుగా వన్ టైమ్ సెటిల్‌మెంట్ వెసులుబాటు కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆధునిక కూరగాయల మార్కెట్ కోసం 42 ఎకరాల భూమి కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.

## ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ



ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ–ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ–ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ–ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి!

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ మాట్లాడారు. మన్నె క్రిషాంక్ ఓ ఉన్నత విద్యావంతుడు, న్యాయవాది, పీహెచ్‌డీ పట్టా పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో ముందుండి పోరాడిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఎస్ఎండీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. గత రెండున్నర



సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకే క్రిషాంక్‌పై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నాలుగేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన పరిస్థితిలో 12 రోజులుగా జైలులో పెట్టి 'హ్యాబిచువల్ అఫెండర్'గా చూపించడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయాలను ప్రశ్నించినందుకే కేసులు పెట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడంలోనే బిజీగా ఉందని కేటీఆర్ విమర్శించారు. కరీంనగర్‌లో పగటిపూట కాల్పులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. కానీ, ఎవరు ట్వీట్ చేశారు అన్నదానిపై మాత్రం అప్రమత్తంగా ఉందని ఎద్దేవా చేశారు. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని ఆరోపిస్తూ పోలీసులు ముఖ్యమంత్రి ప్రైవేట్ ఆర్మీలా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్, జర్నలిస్టులపై వేధింపులు వంటి చర్యలు కొనసాగుతున్నాయన్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా క్రిషాంక్‌ను అరెస్ట్ చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఈ విషయంపై కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ వేస్తామని తెలిపారు.మా నాయకులను వేధించినా మేము వెనక్కి తగ్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలకు ఎవరూ భయపడవద్దు. పార్టీ లీగల్ సెల్ మీకు అండగా ఉంటుంది. న్యాయం, ధర్మం మన వైపు ఉన్నాయి అని తెలిపారు. చివరగా ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను బయటపెడుతున్న మీడియాకు కృతజ్ఞతలు తెలుపారు. కరీంనగర్‌లో పట్టపగలు జ్యువెలరీ షాపులో దాడి జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్‌కు పరువు, సిగ్గు అనేవి లేవని విమర్శించారు. తమ నేతలపై పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రైవేటు ఆర్మీలా పని చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టుల ఫోన్లను పోలీసులు హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎవరెవరితో మాట్లాడుతున్నారో తెలుసుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని కేటీఆర్ కోరారు.

## ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

**సెల్ఫీలు, విశ్రాంతి కోసం ఆపడం సరికాదు**

**బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు పోన్ చేయండి**

**వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక**

హైదరాబాద్,మే4(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షఢీఢీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

**ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు**

**అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,మే4(ప్రజాజ్యోతి): అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967